RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



10 జనవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:189

# భూభారతి"కి గవర్నర్ ఆమోదం

**వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం**

**ప్రజలకు మెరుగ్గైన రెవెన్యూ సేవలు అందిస్తాం**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ :- చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని , ఈ చట్టాన్ని ఆమోదించిన గవర్నర్ గారికి ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు. అలాగే ఈ చట్టం తీసుకురావడానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి నా సహచర మంత్రి వర్గ సభ్యులందరికీ , ప్రజాప్రతినిధులు , రాత్రనకా, పగలనకా పనిచేసిన అధికారులు, సిబ్బందికి అలాగే ఈ చట్టానికి పలు సలహాలు సూచనలు ఇచ్చిన మేధావులకు రాష్ట్ర భూయజమానుల తరపున ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ చట్టంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రిగారికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రెవెన్యూ చట్టం -2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు . ఈ చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా విధివిధానాలను రూపొందించలేదు. భూ సమస్యలేని గ్రామం తెలంగాణలో లేదు. గత ప్రభుత్వం తమ వ్యక్తిగత స్వార్థం కోసం ప్రయోజనాల కోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేసింది. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి మా ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టింది . గ్రామాలలో రెవెన్యూ పాలనను చూడడానికి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని ఇందుకు సంబంధించిన కసరత్తు కొలిక్కివచ్చింది.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోంది.ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలి, రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే ఈ ప్రభుత్వ ఆకాంక్ష. ప్రజాపాలనలో ప్రజలు కేంద్రబిందువుగా మా ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సామన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూశాఖలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయాలి అని అన్నారు.

నోట్:- గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారి ఆమోదం పొందిన భూభారతి బిల్లు కాపీని గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మంత్రిగారికి అందిస్తున్న దృశ్యం

# ఏసీబీ అధికారులు 4 ప్రశ్నలను 40 రకాలుగా అడిగారు :కేటీఆర్



హైదరాబాద్, జనవరి 9(భారత్ సమాచార్)ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ ముగిసింది. సుమారు ఆరున్నర గంటల పాటు కేటీఆర్?ను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఏసీబీ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని మీడియాకు తెలిపారు. అధికారులకు అన్ని విధాలా సహకరించానని, విచారణకు ఎన్ని సార్లు పిలిచినా, హాజరవుతానని తెలిపారు. ఇదొక చెత్త కేసు అని దర్యాప్తు అధికారులకు తెలిపినట్లు చెప్పారు నాలుగు ప్రశ్నలనే 40 రకాలుగా ప్రశ్నించారని ఎద్దేవా చేశారు. ఏసీబీ అధికారులు కొత్త ప్రశ్నలు ఏమీ అడగలేదన్నారు. ఇది రాజకీయ కక్షపూరిత కేసు అని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. పైసలు పంపాను అని తానే చెబుతున్నానని, ఆ డబ్బులు వచ్చాయని వాళ్లు చెబుతున్నారని, అలాంటప్పుడు ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. సాయంత్రం 5.15 సమయంలో కేటీఆర్ ఏసీబీ కార్యాలయం నుంచి బయటకు వచ్చారు.

విచారణ సమయంలో న్యాయవాది రామచంద్రరావు కూడా ఉన్నారు. కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్ , విచారించారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ విచారణను పర్యవేక్షించారు. ఈ విచారణను వేరే గది కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావు చూసేలా ఏర్పాట్లు చేశారు.డీసీపీపై సీరియస్ విచారణ అనంతరం ఏసీబీ కార్యాలయం వెలుపల కేటీఆర్? మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్ కుమార్ అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడితే మీకే నష్టమని ప్రశ్నించారు. అనంతరం అక్కడి నుంచి తెలంగాణ భవన్?కు వెళ్లారు.




## ప్రజాబలం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 9:** ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో డిపిఆర్ఓ కార్యాలయంలో ప్రజాబలం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ డిపిఆర్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాబలం తెలుగు దినపత్రిక పాఠకులకు మరింత చేరువ కావాలని,ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా వుంటూ ప్రజల సమస్యలపై ప్రజా గొంతుగా నిత్యం పోరాడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాబలం

10 జనవరి 2025 శుక్రవారం


## దశాబ్దాలుగా ఓటు బ్యాంకు రాజకీయాలు!

బిసిలకు రాజ్యాధికారం, చట్టసభల్లో బిసి రిజర్వేషన్లు, మా వాటా మాకే, బిసిల కులగణన వంటి పతాక శీర్షికలతో దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీలు, మేధావులు, మీడియా సంస్థలు, విద్యావేత్తలు, ఉన్నత విద్యావంతులు, బిసి సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ ఉద్యోగులు, కవులు, రచయితలు తదితరులు చేస్తున్న భావప్రకటనలు, సామాన్య ప్రజల మధ్య చర్చలు ఎనిమిది దశాబ్దాలకు చేరువలో వున్న స్వాతంత్ర్య భారతాన్ని నేడు తీవ్రంగా ప్రభావితం చేస్తుందనడం నిర్వివాదాంశం. ప్రపంచానికి భారతదేశం ఓ ఆశాకిరణం అంటూ మన ప్రధాని నరేంద్ర మోడీ, బిసి డిక్లరేషన్ అంశాలతో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వంటి నాయకులు సైతం నేటి భవిష్యత్ భారతంలో బిసి సమాజం పాత్ర కీలకమని విశ్వసిస్తున్నారు. దాదాపు దేశ జనాభాలో 50% పైగా వున్న బిసిలు కొన్ని దశాబ్దాలుగా కొంతమంది నాయకుల స్వార్థపూరిత ఓటు బ్యాంకు రాజకీయాలతో విద్య, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో వెనుకబడి వున్నారని, ప్రజాస్వామ్య, లౌకిక భారతంలో సమాన అవకాశాలు పొందలేకపోయారని గణాంకాలతో సహా కొంతమంది మేధావులు, ప్రజాప్రతినిధులు విశ్లేషిస్తున్నారు. చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు అవసరమని, మా హక్కుల కోసం మా పోరాటం అంటూ బిసిల పోరుబాట ప్రారంభమైంది. స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 23% నుంచి 42 శాతానికి పెంచాలని డిమాండ్ వినిపిస్తోంది. ఏదిఏమైనా భారత్ లాంటి దేశంలో ప్రజల జీవితాల్లో మార్పు కేవలం రాజ్యాధికారం ద్వారానే సాధ్యపడుతుందని, కొన్ని దశాబ్దాలుగా రాజ్యాధికారం కొంత మంది చేతుల్లోనే వుందని, ఆ తీరు మారి ప్రజల తీర్పుల్లో మార్పు రావాలనే ఆలోచనలు బలంగా వ్యాపిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో అనంత రామన్ కమిషన్ నివేదిక, 1982లో మురళీధర రావు ఏకసభ్య కమిషన్, తెలంగాణ ఆవిర్భావం తర్వాత బియస్ రాములు నేతృత్వంలోని తొలి తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ వంటివి ఎన్నో విద్య, ఉద్యోగ రంగాల్లో బిసిలు చాలా వెనుకబడి వున్నారని వివరించాయి. నేడు దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి నుంచే బిసిల రాజకీయ చైతన్యం కొత్త మలుపులు తిరుగుతోంది. ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో, అసెంబ్లీ, లోక్‌సభల్లో బిసిల గొంతుకలు వినిపించడం లేదు. మనమంతా కలిసి దేశంలో సగం భాగమై వున్నా కూడా 'మన పాలన' ఏమైందంటూ కారణాలు వెతుక్కుంటున్నారు బిసిలు. ఇన్నాళ్ళు కేవలం పనివాళ్ళు గానే వుంటూ పాలించే వారిగా ఎదగలేకపోయామని, కనీసం మన పిల్లల భవిష్యత్తులను మార్చుకుందామని అనుకుంటున్నారు. ఒకసారి కొన్ని దశాబ్దాల పరిణామక్రమం గమనిస్తే కొంత మంది బిసి నాయకులే తమ స్వార్థపూరిత రాజకీయ పదవుల కోసం కొంత మంది అగ్రకులాల రాజకీయ నాయకులవద్ద బిసి జెండా వాడుకున్నారని, కులసంఘాలను త్యాగం చేశారని తెలుస్తుంది. బిసి కుల సంఘాల్లో కూడా కొన్ని కులాలకు చెందిన కొంత మంది నాయకుల ఆధిపత్య ధోరణే నేటి బిసిల అనైక్యత, వర్గపోరుకు కారణమని మేధావులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఎఎస్ స్థాయి అధికారులు వంటివారు సైతం అభిప్రాయపడుతున్నారు. అడుక్కోవడం మానేసి అడగడం నేర్చుకోవాలంటున్నారు. కనీసం ఇప్పటినుంచైనా ఎన్ని జెండాలు మన మధ్య వున్నా 'బిసిల ఎజెండానే బిసిల రాజ్యాధికారం' కావాలని తమ సందేశాలను వినిపిస్తున్నారు. బిసిల సంఘటితమే నేడు చారిత్రాత్మక అవసరమని, బిసిల ఐక్యత ఓటు రూపమై బ్యాలెట్ బాక్సులో నిక్షిప్తం కావాలని బిసిల అభ్యున్నతికై పాటుపడే వ్యక్తులను నాయకులుగా మార్చాలని ఆశిస్తున్నారు. దేశవ్యాప్తంగా కొన్ని సందర్భాల్లో కొన్ని రాజకీయ వేదికల ద్వారా 'మేము మాత్రమే పాలించగలం' అంటున్న కొంతమంది అగ్రకులాల నాయకులకు 'బహుజనులం.. మేమేం తక్కువ కాదని చూపాల్సిన సందర్భం ఆసన్నమైంది. ఒక దగ్గర 'ఆకలితో వున్న నలుగురు వ్యక్తులకు పది మందికి సరిపడా భోజనం ఇచ్చి, ఇంకో దగ్గర ఆకలితో వున్న ఇంకో 52 మందికి 25 మందికి సరిపడే భోజనం ఇచ్చి ఆకలి తీర్చుకోమంటే ఎలా? అని ప్రశ్నించే కలాలు, గళాలు కావాలిప్పుడు నేటీ బిసిల జీవితాల్లో మార్పు కోసం..! ఆకలి బాధ అందరికీ ఒక్కటే అయినప్పుడు న్యాయం జరగాలి. ప్రస్తుత తరుణంలో బిసిల కులసంఘాల నాయకులు, వారి రాజకీయపార్టీలకతీతంగా ఏకాభిప్రాయానికి రావాలి. దీనికై బిసిల మేధావుల ఫోరాలు, బిసిల ఉన్నత విద్యావంతులు, ఉద్యోగులు తదితర బిసి ప్రముఖులు ముందుకు రావాలి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వున్న బిసిపెద్దలు బిసిల అభ్యున్నతికై తోడ్పాటు అందించాలి. బిసి యువత వీరి వెంట వుంటూ చర్చలు, సమావేశాల్లో వీరికి మద్దతివ్వాలి. 'ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం చదువు' మాత్రమే అన్న నెల్సన్ మండేలా స్ఫూర్తితో బిసి కులాల పిల్లలకు జనాభా ప్రాతిపదికన సమాన విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్చలు జరిపి భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టకుండా జాతి సమైక్యత కాపాడుతూ మహాత్మా గాంధీజీ స్ఫూర్తితో అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాలు నడపుతూ బిసిల హక్కులకై అలుపెరగని పోరాటాలు జరగాలి. అంతర్జాతీయ స్థాయి ప్రతిభను ప్రోత్సహిస్తూనే శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా బిసిలు ఏకమై ఓటు రూపంలో ఒక్కటై 'మేమెంతో మాకంత' అంటూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మన దేశ భవిష్యత్తును మార్చాలి. అందరికీ తెలిసిందే..! వడ్డించే వాడు మనవాడైతే మనం ఎక్కడున్నా 'అన్నీ' అందుతాయి. ఇప్పుడు మనకు వడ్డించేవాడు మనవాడై, మన పాలకుడైతే మన ప్రజాస్వామ్య ఫలాలు మనకు అందుతాయి. ప్రస్తుతం ఎస్‌సి, ఎస్‌టి వారి రాజకీయ, సామాజిక చైతన్యం, సంఘటితం వంటి అంశాలను బిసిలు ఆదర్శంగా తీసుకొని జనాభా ప్రాతిపదికన అన్నిరంగాల్లో అందరికీ సమాన అవకాశాలు కోసం అడుగులు వేయాల్సిందే. ప్రస్తుత పరిస్థితిలో బిసిలంటే కేవలం కొన్ని కులాల సమూహాలు కావు..! బిసిల పోరాటమంటే కొన్ని అగ్రకులాల అవకాశాలకు వ్యతిరేకం కాదు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

**ఆరు నెలల్లో వనపర్తి నియోజకవర్గానికి రూ 70 కోట్ల అభివృద్ధి పనుల మంజూరు**

**వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ 12 వేల రైతు భరోసా**

**భూమిలేని నిరుపేదలకు సైతం రైతు భరోసా అధైర్యం వద్దు**

**అందరికీ రుణమాఫీ చేస్తాం**

**విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభం శంకుస్థాపన అనంతరం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**




రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ క్రమంలోనే అవసరం ఉన్న ప్రతి చోట విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటును చేస్తుందని, ఇప్పటివరకు వనపర్తి నియోజకవర్గానికి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అభ్యర్థన మేరకు రూ. 70 కోట్ల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11ఎల ఉపకేంద్రంతోపాటు గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11ఎల విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించిన ఆయన పలు గ్రామాలకు నూతనంగా మంజూరైన మరో 7 విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాలకు వర్చువల్ విధానంలో వనపర్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గార్లతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు అనంతరం పట్టణంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ సాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు మొదటగా బుధవారం పుట్టినరోజు జరుపుకున్న స్థానిక ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారికి వారు కేకును కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే 45 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ప్రస్తుతం మరో ఏడు విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మించేందుకు 23 కోట్ల రూపాయలకు మంజూరు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు గత ఃఖీూ టిఆర్ఎస్ పాలనలో ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసేందుకు లక్షల్లో లంచాలు తీసుకునేవారని నేడు అలాంటి వాటికి తావు లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి రహిత పాలన కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమను ఏర్పాటు చేయలేదని విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును సైతం మొట్టమొదటిసారిగా ఊూ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన జ్ఞాపకం చేశారు పదేళ్ల కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయని నాయకులు నేడు రుణమాఫీ గురించి మాట్లాడడం హాస్యాస్పదం అని ఆయన అన్నారు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రైతు కూలీలకు సైతం 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందివ్వనుందన్నారుబిరానున్న కాలంలో ప్రతి ఎకరాకు సంపూర్ణంగా సాగునీటిపారుదల చేస్తామని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపరిశీలన పూర్తి

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్‌లి:- ఇందిరమ్మ లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రిగారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే అఅంఱఅతీఖఎ-ఝఱఅఎశ్రీబ్.వశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీజ.ఱఅ కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమీషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది,ఎలాంటి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుంది. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీనాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయింది. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టవలసిన కార్యాచరణపై దృష్టి సారించాలని అలాగే అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదటి విడతలో నివాసస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని, రెండవ దశలో ప్రభుత్వమే నివాస స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని అన్నారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మచారులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్ట్ వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించాం. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణంలోనైనా ఇండ్లు నిర్మించుకోవచ్చని చివరి లబ్దిదారుని వరకు ఇండ్ల మంజూరు చేసి నిర్మించే బాధ్యత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారునోట్:-ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్ వెబ్‌సైట్ ను గురువారం ప్రారంభిస్తున్న రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## ఏఐఎస్ మహిళా అధికారులతో ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు సి.ఎస్ శాంతి కుమారి

హైదరాబాద్, జనవరి 9 :: రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేకంగా ఆల్ ఇండియా సర్వీసుల(ఏఐఎస్)మహిళా అధికారులు స్వయంగా తనిఖీ చేసి, హాస్టళ్లలో రాత్రి బసచేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని, ఈ హాస్టళ్లలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైయిట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. ఈ హాస్టళ్లలో ూ×ూ మహిళా అధికారుల తనిఖీలపై నేడు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్. మాట్లాడుతూ, రాష్ట్రంలో 540 ఎస్.సి., ఎస్.టి. బీసీ, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళ్లున్నాయని, ఈ హాస్టళ్లను తొలిదశలో 29 మంది మహిళా ఐ.ఏ.ఎస్ అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలించి, హాస్టళ్లలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు,వీటిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు ప్రతిపాదనలను అందచేస్తారని వివరించారు. ఈ తనిఖీలు గురించి ఇప్పటికే సవివరమైన మార్గదర్శకాలను రూపొందించామని తెలిపారు. కామన్ డైయిట్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాల కల్పన, హాస్టళ్ల నిర్వహణ తదితర అంశాలపై ఈ మహిళా అధికారులు పరిశీలిస్తారని వెల్లడించారు. ఈనెల 25 వ తేదీ లోపు తొలిదశ తనిఖీలు పూర్తి చేస్తారని సి.ఎస్ తెలిపారు. తొలిదశ తనిఖీలు ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ పై సవివరమైన సమీక్ష చేపడతామని అన్నారు. తదుపరి అన్ని స్థాయిల %ూ×ూ% అధికారులతో సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సి.ఎస్ శాంతి కుమారి వెల్లడించారు. ఎస్.సి. డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## 16న మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి జయంతి ఏర్పాట్లు పూర్తి చేయండి – సీఎస్ శాంతికుమారి ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 9 :: మాజీ కేంద్ర మంత్రి, దివంగత ఎస్. జైపాల్ రెడ్డి 83 వ జయంతిని ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 16 వ తేదీన ఎస్. జైపాల్ రెడ్డి జయంతిని స్టేట్ ఫంక్షన్ గా జరుపుతూ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నెక్లెస్ రోడ్ లో జైపాల్ రెడ్డి మెమోరియల్ స్ఫూర్తి స్థల్ లో సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు శానిటేషన్, పార్కింగ్, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు.

# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ



భువనేశ్వర్ జనవరి 9 : విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది.ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ ఛేవారు.ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు.విదేశాంగ శాఖ ప్రకారం.. రైలు టూరుకు చెందిన అన్ని ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఆయా దేశాల నుంచి ఇండియాకు వచ్చే ప్రవాసీల రిటర్న్ విమాన ఖర్చులో 90 శాతం కూడా ప్రభుత్వమే పెట్టుకోనున్నది. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హోటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.

# తెలుగు సాహిత్యానికి పింగళి సేవ

అగ్రశ్రేణి కవిగా, విమర్శకులుగా, పరిశోధకులుగా, వక్తగా, సాహిత్యాచార్యులుగా ప్రసిద్ధి గాంచిన సాహితీ వేత్త ఆచార్య పింగళి లక్ష్మీకాంతం. ఆంధ్ర భోజుడు శ్రీ కృష్ణ దేవ రాయలు ఆస్థానంలోని అష్ట దిగ్గజ కవులలో ఒకరైన పింగళి సూరన వంశీయులు, తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి శిష్యులు, కుర్తాళం సిద్ధేశ్వరి పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి వారికి గురువులు పింగళి. పింగళి లక్ష్మీకాంతం (జనవరి 10, 1894 – జనవరి 10, 1972) ప్రసిద్ధ తెలుగు కవి. లక్ష్మీకాంతం అధ్యాప కులుగా, నటులుగా, కవిగా బహు ముఖ ప్రజ్ఞను ప్రదర్శించారు. పింగళి కాటూరి జంటకవులలో పింగళి ఆయనే. పింగళి లక్ష్మీకాంతం 1894, జనవరి 10 న కృష్ణా జిల్లా ఆర్తమూరులో వెంకట రత్నం, కుటుంబమ్మలకు జన్మిం చారు. రేపల్లెలో ప్రాథమిక విద్యా భ్యాసం, మచిలీ పట్నం లోని హిందూ ఉన్నత పాఠశాల, నోబుల్ కళాశాలలో చదివారు. మద్రాసు విశ్వ విద్యా లయంలో ఎం.ఏ. పట్టా పొందారు. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రికి శుశ్రూష చేసి, సంస్కృతాం ధ్రాలలో బాగా పరిచి ఆ మహాను భావుల శిష్యులలో అగ్ర గణ్యుల య్యారు. కాటూరి వెంకటేశ్వర రావుతో కలసి ఆయన ఆంజనేయ స్వామిపై శతకం చెప్పారు. వీరిరు వురు జంట కవులుగా పలు చోట్ల శతావధా నాలు చేశారు. పాండవో ద్యోగ విజయములు, ముద్రా రాక్షసము నాటకాలలో ధర్మరాజు, రాక్షస మంత్రిగా పాత్రలు పోషించి పేరు పొందారు. నోబుల్ కళాశాలకు చెందిన పాఠశాలలో ఆంధ్ర పండితుడిగా పని చేశారు. మద్రాసు విశ్వ విద్యాలయం లోని ప్రాచ్య పరిశోధన విభాగంలో కొంతకాలం పరిశోధన చేశారు. ఆంధ్ర విశ్వ కళా పరిషత్తులో, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఆంధ్రాచార్యులుగా, అధ్యక్షులుగా పని చేశారు. 1906లో ప్రారంభమైన ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు కోర్సు 1931లో ప్రారంభమైనప్పుడు దానికి లెక్చరర్ గా, శాఖాధ్యక్షులు గా, పింగళి లక్ష్మీ కాంతంను నాటి ఉప కులపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ పిలిపించి నియమించారు. 1949 వరకు అక్కడ పని చేసి, తర్వాత కేంద్ర సాహిత్య అకాడమీ స్థాపించాక తెలుగు భాషా ప్రతి నిధిగా చేరారు. విజయవాడ ఆకాశ వాణి కేంద్రంలో ప్రసంగాల విభాగా నికి ప్రయోక్తగా ఉన్నారు.1954 – 1961 విజయవాడ ఆకాశవాణి కేంద్రం సలహాదారుగా పని చేశారు. హైదరాబాద్ కు బదిలీ చేస్తే ఉద్యో గమే వదులు కుంటామని భీష్మించు కుని కూర్చున్నారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి ఆహ్వానం అందుకుని అందులో చేరారు. అలా ఆంధ్రలోని ఉత్తమ విశ్వ విద్యాలయాల తెలుగు విభాగాలకు ఆయన పునాది వేశారు. తిరుపతిలో ప్రొఫెసర్ గా పదవీ విరమణ చేస్తూనే తెలుగు మాధ్యమంలో డిగ్రీ స్థాయివరకు విద్యాబోధన అంశం, తెలుగు అకా డమీ రూపకల్పన తదితరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. విశ్రాంత జీవితంలో మిత్రులు, శిష్యుల ప్రోద్బలంతో కొద్ది కాలమే పుస్తకరచన, ప్రచురణ చేపట్టారు. 75ఏళ్ళ వయసులో, ఆరు దశా బ్దాలు సహ జీవనం చేసిన నేపథ్యంలో, 1969లో సతీ వియోగం ఆయనను కుంగ దీసింది. సాహిత్య వ్యవహారాలు, అధికార సంఘాల, బాధ్యతలను చేపట్టినా, మనసు లోని బాధను మరచి పోలేక పొయ్యారు. ఆంధ్ర సాహిత్య అకాడమీలో విశిష్ట సభ్యత్వం, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ గౌరవ డాక్టరేట్ బిరుదు అందుకున్నారు.1970 నాటికి అనారోగ్యాలు ఆయనను వెంటాడాయి. అయితే చికిత్స కోసం1971 ఆగస్టులో తిరుపతి నుండి హైదరాబాద్ వెళ్ళారు. 1972 జనవరిలో సంక్రాంతికి ముందు తెలుగు సాహిత్య రంగంలో అవిరళ కృషి సల్పిన పింగళి లక్ష్మీ కాంతం1972 సంవత్సరం జనవరి 10 తేదీన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. సాధారణంగా జయంతి, వర్ధం తులు ఒకేరోజు రావటం బహు అరుదు. అయితే పింగళి పుట్టిన రోజు, మరణించిన రోజు ఒక్కటే జనవరి 10 కావడం విశేషం.

## నవ్వు దివ్యౌషధం..

నవరసాల సారమే జీవనం. అందులో ఏ రసం పాలు తక్కువైనా సమస్య లేదు కానీ, హాస్యరసం పాలు మాత్రం అసలు తక్కువకాకూడదు. అది లోపిస్తే జీవితమంతా వేదనే మిగులుతుంది. అయితే, నేటి యాంత్రిక జీవనంలో, పోటీ ప్రపంచంలో మన జీవితాల్లో హాస్యరస పాలు క్రమంగా తగ్గిపోతోంది. ఆవేశం, ఆగ్రహం, అసంతృప్తి, అహం, మానసిక ఒత్తిడి వంటివి నవ్వును, నవ్వే గుణాన్ని మింగేస్తున్నాయి. ప్రపంచ నవ్వుల దినోత్సవం మొదటి సారిగా 1998, జనవరి 10న భారత దేశంలోని ముంబైలో జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించిన డాక్టర్ మదన్ కటారియా ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేశాడు. మొదట జనవరి రెండవ ఆదివారం జరుపుకునే వారు. జనవరిలో చలి ఎక్కువగా ఉంటుందన్న హాస్య ప్రియులు కోరిక మేరకు లాఫ్టర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ దీన్ని మే మొదటి ఆదివారం జరుపుతూ వచ్చింది. అయితే భారత దేశంలో జనవరి 10న మొదటి సారి ఈ దినోత్సవాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది భారత దేశమే, భారతీయుడే కావడం విశేషం. ముంబైకి చెందిన ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ మదన్ కటారియా ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని సృష్టించారు. 'నవ్వు ఒక యోగం' అనే కాన్సెప్ట్ను ప్రపంచానికి చాటిన అయన భారతీయుడే కావడం విశేషం.వ్యక్తులు తమను తాము మార్చుకోవటానికీ, ప్రపంచాన్ని శాంతియుతంగా, సానుకూలంగా మార్చడానికి అవసరమైన శక్తివంతమైన భావోద్వేగం నవ్వు ఒక్కటే. నవ్వు అనేది ఒక వ్యక్తి ముఖ కవళికలపై, భావోద్వేగాలపై ప్రభావం చూపుతుందన్న ఉద్దేశ్యంతో మదన్ కటారియా నవ్వు యోగా ఉద్యమాన్ని ప్రారంభించాడు. మొదట్లో నవ్వుల క్లబ్ (లాఫర్ క్లబ్)గా ప్రారంభమైన ఈ వేడుక తరువాత కాలంలో 65 దేశాలలో ఆరు వేల క్లబ్బుల వరకు విస్తరించింది. నవ్వడం వలన శరీరంలో ఉన్న రోగాలన్నీ మటుమాయమై పోతాయని ఆరోగ్య నిపుణులు చెపుతున్నారు. నవ్వడం మూలాన జీవితంలోని ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని వారంటున్నారు. రోజులో కనీసం నాలుగైదు సార్లయినా మనసారా నవ్వడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుంది. ఒక మనిషి సంతోషంగా ఉంటే అతని కుటుంబం సంతోషంగా ఉంటుంది. అలా కుటుంబాలన్నీ సంతోషంగా ఉంటే సమాజమంతా సంతోషంగా ఉంటుంది.. అప్పుడు ప్రపంచమంతా సంతోషంగా ఉంటుందనేది ఈ నవ్వుల దినోత్సవ నిర్వహణ వెనుక ఉన్న భావన. భారతదేశంలో హాస్యానిది తొలి నుంచీ పెద్దపీటే. రాజుల ఆస్థానాలలో విదూషకులు కేవలం మహారాజులను నవ్వించడానికే ఉండేవారు. తెనాలి రామకృష్ణుడు, బీర్బల్? పండించిన హాస్యం అజరామరం. ఈ రెండు తరహాలు కథలు నవ్వుతో పాటు ఆలోచననూ కలిగిస్తాయి. నిజానికి నవ్వుతో లేదా జోక్?తో ఆలోచనను రేకెత్తించే హాస్యమే మరుపు రాకుండా మిగిలి పోతుంది. అక్బర్? –బీర్బల్? కథలు ఎన్నో ఆలో చనలను రేకెత్తిస్తాయి. తెనాలి రామకృష్ణుడి కథలు తెలివిని పెంచుతాయి. పరమానందయ్య శిష్యుల కథలు కూడా మంచి హాస్యాన్ని పుట్టిస్తాయి. మన జానపద గీతాల్లోనూ హాస్యరసం పొంగి పొర్లుతుంది. ఇంకా పల్లెసుద్దుల్లో, పల్లెల్లో పనిపాటు చేసుకుంటూ పాడుకునే పాటల్లో ఎంతో సునిశిత హాస్యం దొర్లుతుంది. పువ్వులు, పక్షులు, జంతువులు.. తమ తమ స్వభావాలతో తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, పరిసరాలను ఆనందమయంగా చేసుకుంటాయి. వాటితో పోలిస్తే విచక్షణ, వివేకం కలిగిన మానవులం ఈ జీవితాన్ని, ఎందుకు సంతోషకరం చేసుకోలేం. ఈ సృష్టిలో పైసా ఖర్చు లేనిది చిరునవ్వు మాత్రమే. కానీ, దాన్ని 'కొనితెచ్చు' కోవాల్సినంత దుస్థితిలో మానవ జీవితాలు ఉన్నాయి. రోజుల్లో వస్తున్న సగం జబ్బులకు ఒత్తిడే కారణం. 70 శాతం రోగాలు ఒత్తిడితోనే కలుగుతున్నాయనేది వైద్య అధ్యయనాల సారాంశం. అధిక రక్తపోటు, గుండె జబ్బులు, డిప్రెషన్? (కుంగుబాటు), అలర్జీ, ఇన్సోమియా, మైగ్రేయిన్?, ఆతృత, పెప్టిక్? అల్సర్?.. ఇవన్నీ ఒత్తిడి వల్ల వచ్చేవే. నవ్వుల టానిక్? మాత్రమే వీటికి ఔషధం. ఉదయం లేస్తూనే ఒక చిరునవ్వును ముఖంపైకి తెచ్చుకుంటే ఇవన్నీ మటుమాయమైనట్టే. నవ్వుతో రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన లింపొజైట్స్ ఉత్పత్తి పెరుగుతుంది. ముక్కు, శ్వాసకోశాల్లోని పొరల్లో మెరుగుదల ఉంటుంది. శరీరంలో సహజరోగ నిరోధక హార్మోన్ల ఉత్పత్తి పెరిగి ఆర్థరైటిస్, స్పాండలైటిస్, మైగ్రేన్ లాంటి వ్యాధులకు ఉపశమనం లభిస్తుంది. ఊపిరి తిత్తుల సామర్థ్యం, రక్తంలో ఆక్సిజన్ పరిమాణం పెరుగుతాయి. దీని వల్ల ఆస్తమా రోగులకూ మేలు జరుగుతుంది. మనుషులు వేర్వేరు భాషలు, దేశాలకు చెందిన వారైనా అందరికీ అర్థమయ్యే, అందరికీ వచ్చే యూనివర్సల్ లాంగ్వేజ్ మాత్రం నవ్వే. ఇది ఎవరూ నేర్చుకొనే అవసరం లేని భాష. అందరిలోనూ సహజ, స్వభావ సిద్ధంగా ఉంటుంది. అయితే, ప్రతి మనిషీ తనలో సహజంగా ఉండే నవ్వును నవ్వడం లేదా దానిని ఉపయోగించడం నానాటికీ మరిచిపోతున్నాడు. పుట్టుకతోనే అబ్బే విద్య నవ్వు మాత్రమే. సకల జీవరాశిలో మనిషికి మాత్రమే నవ్వుకునే, నవ్వే గుణమూ, లక్షణమూ ఉన్నాయను కోవడం అజ్ఞానం. చాలా గుణాలలాగే నవ్వు కూడా మన చుట్టూ ఉన్న జీవరాశి అంతటిలో ఉన్నాయి. పువ్వులు వికసించడమే హాసం. పక్షుల కిలకిలరావాలే కిలకిలల నవ్వులు. జంతువులు చేసే కొన్ని శబ్దాలు నవ్వులకు సంకేతాలే. నవ్వు అనేది మనిషి అభ్యాసంతో నేర్చుకునే విద్య కాదు. జన్మతః లభించిన లక్షణం. సెల్ ఫోన్లు మానవ జీవితంపై ఎంతో ప్రభావం చూపుతున్నాయి. సెల్?ఫోన్లు వచ్చాక మనుషుల మధ్య మాటలే కరువయ్యాయి. ఇద్దరు మనసు విప్పి మాట్లాడు కుంటేనే కదా.. ఆ సంభాషణలో నుంచి హాస్యం పుట్టేది. ఇప్పుడు ఎవరికి వారు సెల్‌ఫోన్ల తోనే మాట్లాడు తున్నారు. అరచేతిలోని సెల్ ఫోన్ మనసుకు నవ్వును తాకనివ్వడం లేదని ఎవరూ గుర్తించడం లేదు. వాట్సాప్‌లో పోస్టుల జోకులకే నవ్వు తున్నాం. స్వతహాగా నవ్వడం ఏనాడో మరిచి పోయాం. చింతలు, చికాకులు, అర్థం లేని లక్ష్యాల వైపు పరుగులతో మనిషిలో హాస్య ప్రియత్వ సహజ లక్షణం తగ్గిపో తున్నది. నవ్వు ఇలా మహా భాగ్యమై పోయినందుకే లాఫింగ్? క్లబ్బులు వచ్చాయి. మనిషి కొత్తగా నవ్వడం నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నవ్వు యోగమే కాదు.. నవ్వు వ్యాయామం కూడా. ముఖంలో నవ్వు కనబడాలి అంటే ముఖం లోని ముప్పై రెండు కండరాలు కదలాలట. నవ్వడం కూడా ఒక వ్యాయామం. ఒక్క నవ్వుతో 32 కండరాలను కదిలించడం అంటే అది ఎంత గొప్ప వ్యాయామం కాక మరేమిటి. చక్కని నవ్వు వల్ల ముఖ కవళికలు మెరుగవుతాయి. ముఖ కండరాల్లో రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. వృద్ధాప్య ఛాయలు, ముడతలను దరి చేరనివ్వదు. మనసు స్వచ్ఛంగా ఉన్న వాళ్లకే స్వచ్ఛమైన నవ్వు వస్తుంది.యోగాతో పోలిస్తే నవ్వడం చాలా సులువు. యోగా అంటే కొన్ని భంగిమలు ప్రదర్శించాలి. దీనికి అవేమీ అవసరం లేదు. పెదాలను కాస్త కదిలిస్తే చాలు.. మానసిక ఒత్తిడిని నవ్వు తగ్గిస్తుంది. హాయిగా నవ్వడం వల్ల ఒత్తిడి దిగిపోయి రిలాక్స్ కలుగుతుంది. కుంగుబాటు (డిప్రెషన్?) నుంచి నవ్వు బయట పడవేస్తుంది. ఉద్విగ్నత, భావోద్వేగాలను నవ్వు సమస్థితిలో ఉంచుతుంది. ఇవి అదుపులో ఉంటేనే ఇతరులతో సంబంధ బాంధవ్యాలు సవ్యంగా గలుగుతారు. అంటే మనసులో ఎటువంటి కల్మషం లేని వారు మనసారా స్వచ్ఛంగా నవ్వగలరు.

## ఆంగ్లం - హిందీకి సారుప్యతలున్నాయా?

హిందీ భాష ఒక్క హిందుస్థాన్‌కే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా 610 మిలియన్ల ప్రజలు మాట్లాడుతున్నారు. ఇంగ్లీష్ (1,456 మిలియన్లు), మాండరిన్ చైనీస్(1,138 మిలియన్లు) తర్వాత అటుకులు మాట్లాడే 'ప్రపంచ భాష'గా హిందీకి ప్రత్యేకత ఉన్నది. హిందీ భాష వ్యాప్తిలో సినిమా పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచంలోనే అతి పెద్ద బాలీవుడ్ ఫిలిమ్ ఇండస్ట్రీ విడుదల చేస్తున్న హిందీ సినిమాలతో ప్రపంచ దేశాలన్నింటిలో హిందీ విస్తృత ప్రచారం, ఆదరణ, మక్కువ క్రమంగా పెరుగుతున్నది. తొలిసారిగా 10 జనవరి 1975న హిందీ భాష ప్రాధాన్యం, మాధుర్యాలు, భాషాభిమానాల ఏకీకరణ, ప్రముఖ రచయితల ప్రస్తావనల లక్ష్యాలతో కూడిన "ప్రపంచ హిందీ మహాసభలు" పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించారు. ఈ రోజుకు గుర్తుగా 2006 నుంచి ప్రతి ఏట 10 జనవరిన "ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్" నిర్వహించుతోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ హిందీ దినం సందర్భంగా హిందీ భాష మాట్లాడడం, రచనలు, సాహిత్యం, హిందీ భాషను మాట్లాడే ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, సంస్కృతులను ప్రచారం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తున్నారు. అంతర్జాతీయ వేదికల్లో హిందీ భాషకు పట్టం కట్టడం, సాహిత్య వారసత్వాల పరిరక్షణ,విద్యాలయాల్లో హిందూ భాష బోధనలను ప్రోత్సహించడం, హిందీ భాషకు అందాన్ని ఆదరణను తీసుకువచ్చిన సాహితీవేత్తలను సముచితంగా గౌరవించడం ఈ వేదికలో విధిగా జరగాలి. ప్రపంచ హిందీ దినం–2025 థీమ్‌గా "ఏకత, సాంస్కృతిక ఆత్మగౌరవ ప్రపంచ గొంతుక–హిందీ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. డిజిటల్ అంతర్జాల సాంకేతిక ప్రపంచ ఏకీకరణలో హిందీ కూడా ప్రధాన భూమిక నిర్వహించే విధంగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని భాషాభిమానులు కోరుకుంటున్నారు. సంస్కృత భాష నుండి జనించిన ఇండో–ఆర్యన్ భాషగానే కాకుండా ఇండో–యూరోపియన్ భాషగా కూడా హిందీ పేరుంది. ఈ కారణంగానే యూరోపియన్ భాషలతో, ముఖ్యంగా ఆంగ్ల భాషతో హిందీకి పలు సారూప్యతలు కనిపిస్తాయి. భారత దేశంలో అధికారిక భాషగా హిందీకి ప్రత్యేక స్థానం ఇవ్వబడింది మన దేశంలో 345 మిలియన్ల ప్రజలు హిందీ మాట్లాడితే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 610 మిలియన్ల జనులు హిందీ భాషలో సంభాషిస్తున్నారు. ఆసియా ఖండంలో అధిక జనులు హిందీ మాట్లాడుతుండగా దక్షిణ ఆఫ్రికా, అమెరికా, ఫిజీ, మారిషస్, బంగ్లాదేశ్, యెమన్, ఉగాండా లాంటి దేశాల్లో కూడా భాష పోషణ కనిపిస్తుంది. నేడు మేధో వలసలు పెరగడంతో ప్రపంచ దేశాలకు కూడా హిందీ విస్తరించడా క్రమంగా పెరుగుతున్నది. దేవనగరి లిపిలో ప్రకటించే హిందీకి మృదు భాషగా కీర్తి ఉన్నది. ఉత్తర భారతంలోని రాష్ట్రాల ప్రజలు హిందీ భాషను అధికంగా వినియోగిస్తున్నారు. 14 సెప్టెంబర్ 1949 రోజున హిందీని అధికారిక భారత భాషగా తీర్మానించిన కారణంగా 14 సెప్టెంబర్ రోజున "జాతీయ హిందీ దినం" కూడా ప్రతి ఏట నిర్వహించుకుంటున్నామని మరిచి పోరాదు. హిందీ భాషను విశ్వవ్యాప్తంగా ప్రచారం చేయడం, హిందీ భాష సంస్కృతులను కాపాడడం, విద్యాపరంగా ప్రోత్సహించడం, భాషను కాపాడుకోవడం, సాంస్కృతిక వినియమ మాధ్యమాల, అంతర్జాతీయ ఏకీకరణ సాధనంగా వినియోగించానికి ప్రతి ఒక్క భాషాభిమానం కృషి చేయాలి. ప్రపంచ హిందీ దినం రోజున సాహితీ కార్యక్రమాలు, హిందీ భాష ఆధార పోటీలు, విద్యాబోధనలు, సాంస్కృతిక వేడుకలు, ప్రచార మాధ్యమాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే వేదికగా ఉపయోగపడాలి.

## లోకేష్... ఇమేజ్... భారీగానే పెరిగిందే



విజయవాడ, జనవరి 9,మొన్నటి వరకు నారా లోకేష్ ఒక ఫెయిల్యూర్ నాయకుడు. కనీసం ఆయనను నేతగా అంగీకరించని పరిస్థితి. కానీ నేడు ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ అందరి నోట నానుతున్నారు. ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా తెలంగాణ బిజెపి తమ పోస్టర్లలో ముఖ్య నాయకుల ఫోటోలను ముద్రించింది. అందులో లోకేష్ కు స్థానం దక్కింది. అగ్ర నేతలతో పాటు లోకేష్ ఫోటోలు కూడా వేయడం ఆకర్షించింది. బిజెపి అగ్ర నేతలుగా ఉన్న ప్రధాని మోదీ, అమిత్ షా, ఎన్డీఏ నేతలుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో పాటుగా లోకేష్ ఫోటోలు కూడా ప్రచురించారు. ప్రధాని పర్యటన సందర్భంగా తాజాగా విశాఖలోసైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో సైతం.. అగ్రనేతల సరసన లోకేష్ ఫోటో కనిపించడం చర్చకు దారితీసింది. ప్రధాన మోడీకి స్వాగతం పలుకుతూ ముద్రించిన ఫ్లెక్సీలలో ప్రధాని మోదీకి ఒకపక్క పవన్ ఉండగా.. మరోపక్క చంద్రబాబుతో పాటు లోకేష్ ఉన్నారు. ఇన్ని రోజులు కూటమి నేతలుగా చంద్రబాబు, పవన్, పురందేశ్వరి మాత్రమే ఉండేవారు. అటువంటిది ఇప్పుడు వారందరి సరసన లోకేష్ స్థానం దక్కుతుండడం విశేషం.ఈ ఎన్నికలకు ముందు లోకేష్ పరిస్థితి ఏంటి అన్నది ఒక్కసారి చర్చిస్తే.. కనీసం ఆయన నాయకుడు అన్న విషయాన్ని మరిచిపోయి రెచ్చిపోయేది వైసిపి ఆయన ఒక ఫెయిల్యూర్ నాయకుడిగా సంబోధించేది. గత ఐదేళ్లలో టిడిపి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంది. చంద్రబాబు అరెస్టు తో పాటు కొన్ని ఇతర సందర్భాల్లో కూడా లోకేష్ నాయకత్వం స్పష్టంగా బయటకు వచ్చింది. ఆ సమయంలో కేంద్ర పెద్దల సాయాన్ని కోరుతూ ఏకంగా ఢిల్లీ వెళ్లారు లోకేష్. అంతకుముందు ఏపీలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. నాటి వైసిపి సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేయలేదు. సంయమనంతో ముందుకు సాగారు. పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు.ఏపీలో కూటమిపై అనేక రకాల విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో పవన్తో పాటు లోకేష్పాత్ర పై ప్రత్యర్థులు రకరకాల ప్రచారం చేస్తున్నారు. లోకేష్ విషయంలో జనసేన నుంచి అభ్యంతరాలు ఉన్నాయని కూడా చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో అటువంటి పరిస్థితి ఏమీ కనిపించడం లేదు. లోకేష్ పవన్ విషయంలో ప్రత్యేక గౌరవంతో ముందుకు సాగుతున్నారు. ఇటీవల గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఎదురుపడిన పవన్ కళ్యాణ్ సాదరంగా స్వాగతం పలికారు. ఆత్మీయంగా అలింగనం చేసుకున్నారు. అయితే లోకేష్ విషయంలో జనసేన అభిప్రాయం అంటూ ప్రత్యర్థులు దిగిన విమర్శలు, ప్రచారం ఉత్తనేనని తేలిపోయింది.అయితే మొన్నటికి మొన్న తెలంగాణ బిజెపి సైతం లోకేష్ కు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం విశేషం. అసలు తెలుగుదేశం పార్టీతో తెలంగాణలో బిజెపికి అస్సలు సంబంధాలు లేవు. అయినా సరే అక్కడ ఫ్లెక్సీలలో లోకేష్ కు చోటు దక్కిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు, పవన్ అంటే ఎన్ డి ఏ పక్ష నేతలు. కానీ వారి సరసన లోకేష్ ను గుర్తించారంటే ఆయన ఎంత గానో ప్రభావం చూపుతున్నారో అర్థం చేసుకోవచ్చు, ప్రధాని మోదవిశాఖలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో సైతం లోకేష్ కనిపిస్తున్నారు. చివరకు ప్రధాన పత్రికలతో పాటు మీడియాకి ఇచ్చిన యాడ్స్ లో సైతం ఆ ముగ్గురు నేతల సరసన లోకేష్ ఫోటో కనిపిస్తుండడంతో టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది.

## సిక్కోలులో ఘరానా మోసం

శ్రీకాకుళం, జనవరి 9,ఏపీలో ఘరానా మోసం జరిగింది. నెల్లూరు జిల్లాలోని 'ఆర్ఆర్ ట్రేడర్స్ ఢ ఆర్డర్స్ సప్లయర్స్' డిస్కౌంట్ పేరిట జనాలనుంచి కోటి రూపాయలు దోచేశారు. గృహ అవసర వస్తువులు అది తక్కువ ధరలకు ఇస్తామంటూ తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్న దుండగులు అడ్వాన్సులు కట్టించుకుని రాత్రికి రాత్రే పరారయ్యారు. గత నెల రోజులుగా కోట బజారులో అద్దెకు రూములు తీసుకొని ఫర్నిచర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, దబారులు, బిందెలు మొదలుగు వస్తువులపై భారీ డిస్కౌంట్ ఇస్తామని నమ్మించి కోటి రూపాయలకుపైగా నగదుతో పరారయ్యారు. ఈ మేరకు 'ఖీఖీ ట్రేడర్స్' డిసెంబర్, జనవరి నెలల్లో కొద్దికొద్దిగా కట్టించుకుని తీరా మొత్తం కట్టగానే పారిపోయారంటూ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆడిపిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న నగదు సైతం తీసుకుని మోసం చేశారని కన్నీరుమున్నీరవుతున్నారు. కోట మండల కేంద్రంలో గత నెలరోజుల ముందు ఆర్ఆర్ ట్రేడర్స్ ఢ ఆర్డర్స్ సప్లయర్స్ పేరుతో రెండు దుకాణాలను అద్దెకు తీసుకుంది. పదిమంది ఎంప్లాయిస్ తో గృహ అవసరాలకు అవసరమయ్యే వస్తువులన్నిటిని డిస్ ప్లేలో పెట్టి మార్కెట్ రేటుకంటే సగం రేటుకే వస్తుందంటూ జనాలను నమ్మించింది. మొదట కట్టిన వారికి 10 నుంచి 20 రోజుల్లో వస్తువులు ఇచ్చి నమ్మించారు. తక్కువ సమయంలోనే వస్తువులు ఇవ్వడంతో ఆ నోట ఈ నోట భారీ స్థాయిలో పబ్లిసిటీ పెరిగింది. అధిక జనాలు లక్షల రూపాయలు కట్టడంతో ఒక్కసారిగా సుమారు కోటి రూపాయల పైన నగదుతో రాత్రికి రాత్రే ఖాళీ చేసి వెళ్లిపోయారు. షాపుల్లో పనిచేయడానికి స్థానికంగా పెట్టుకున్న ఎంప్లాయిస్ వారికి ఫోన్లు చేసి వారి ఇళ్ల దగ్గరకు వెళితే వారు కనిపించకపోవడంతో విషయాన్ని బాధితులకు చేరవేశారు. విషయం తెలుసుకున్న బాధితులు భారీ స్థాయిలో దుకాణాల వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## ఇచ్ఛాపురంలో స్వల్ప భూ ప్రకంపనలు

శ్రీకాకుళం ఇటీవల కాలంలో ఏపీలోని పలు ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తున్నాయి. తాజాగా శ్రీకాకుళం జిల్లాలో భూప్రకంపనలు వచ్చాయి. బుధవారం రాత్రి 10:50 గంటలకు, గురువారం తెల్లవారుజామున 4:56 గంటలకు ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. 2022లో జనవరి 4 నుంచి 12వ తేదీ వరకూ ఆరుసార్లు, గతేడాది ఆగస్టులో రెండు సార్లు ప్రకంపనలు సంభవించాయి.

# తగ్గేదెలా...

## 100 కోట్లపైనే బెట్టింగ్స్

ఏలూరు, జనవరి 9,సంక్రాంతి పండుగకు మరో వారం ఉండగానే ఏపీలో పందెం కోళ్ల హంగామా నడుస్తోంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో గుట్టు చప్పుడు కాకుండానే పందెం రాయుళ్లు కాలుదువ్వుతున్నారు. పెద్దగా హంగామా చేయకుండా రాత్రి వేళల్లో రహస్యంగా పందేలు నిర్వహిస్తున్నారు.చీకటి పడగానే 7 గంటలకు పందెం మొదలుపెట్టి లైట్ల వెలుతురులోనూ తెల్లారేలోపు కంప్లీట్ చేస్తున్నారు. ఉండి, భీమవరం ప్రాంతాల్లో ఒక్కో వారం ఒక్కో ప్రాంతంలో పందేలు వేస్తున్నారు. బరిలోకి దిగేవారికి సీక్రెట్ గా సమాచారం ఇచ్చి ఐడీ కార్డులను పంచుతున్నారు. అంతేకాదు ఇక వీరి పందేలను ఫొటో, వీడియో తీయకుండా ముందు జాగ్రత్తలు తీసకుంటున్నారు.ఇక ఒక్కో పందెం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల చొప్పున నడుస్తున్నాయట. కొన్నిసార్లు రూ.50 లక్షలకు వరకూ బెట్టింగులు పెడుతున్నారు. పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలోని తదితర మండలాల్లో కోళ్లను కొనుగోలు చేసి రంగంలోకి దిగుతున్నారట. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కోళ్లు గోదావరి జిల్లాకు తరలివెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఇప్పటికే దాదాపు రూ.100 కోట్లు చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. పందేలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏలూరు రేంజి డీఐజీ అశోక్‌కుమార్ సీరియస్ వార్నింగ్ ఇస్తున్నప్పటికీ బెట్టింగ్ రాయుళ్లు గుట్టు చప్పుడు కాకుండా కాసులు దండుకోవడం సంచలనం రేపుతోంది.

ఎక్కెడక్కడ జరుగుతాయంటే

సంక్రాంతి పండగ వచ్చిందంటే చాలు కోడిపందాలు జోరున సాగుతుంటాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లోని కోస్తా తీర ప్రాంతంలో కోడిపందాలు చాలా ప్రసిద్ధి చెందినవి. కోడిపందాలు అనేవి ఇక్కడ సాంప్రదాయంలో ఒక భాగం. ఏపీలో సంక్రాంతి కోడిపందాలు ఏ ఏ ఊళ్ళల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహించే పట్టణాల్లో భీమవరం ఒకటి భీమవరం చుట్టుపక్కల ఉన్న అనేక గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలను చూసేందుకు దేశ విదేశాల నుంచి ఔత్సాహికులు వస్తారు. ఇక్కడ కోడిపందాల సమయంలో వందల కోట్లు చేతులు మారుతుందని స్థానికులు చెబుతుంటారు.తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురంలో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలు చూసేందుకు పెద్ద ఎత్తున ఔత్సాహికులు తరలి వస్తుంటారుపశ్చిమగోదావరి జిల్లాలో ఉన్నటువంటి ఏలూరు ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తారు. ఇక్కడ కోడిపందాలను చూసేందుకు దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తారు.గోదావరి జిల్లాలో ఉన్నటువంటి దాదాపు అన్ని మండల కేంద్రాల్లో కూడా కోడిపందాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. నిజానికి వీటి పైన ప్రభుత్వం నిషేధం పెట్టినప్పటికీ కూడా అనధికారికంగా ఈ పొందాలను ఎక్కువగా నిర్వహిస్తుంటారు. అయితే అనధికారికంగా నిర్వహించే కోడిపందాల బరుల్లోకి వెళ్ళినట్లయితే పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కనుక చట్టాన్ని అతిక్రమించకుండా ఉంటే మంచిది.మరోవైపు ఈ కోడి పందాల్లో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారుతుంది. కోడి పందాల పందెం రాయుళ్లు పెద్ద ఎత్తున పందాలు కాస్తుంటారు. అయితే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కోడిపందాలపై నిషేధం విధించిన కారణంగా, కోడిపందాలలో పాల్గొన్న వారి పైన పోలీసులు కఠినంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.మరోవైపు కోడిపందాలతో పాటు సాంప్రదాయ క్రీడలు కూడా ఆంధ్రప్రదేశ్ లో పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. సంక్రాంతి సందర్భంగా పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించడం ప్రతి గ్రామంలోనూ చూస్తాము. ముఖ్యంగా మహిళలు ఈ ముగ్గుల పోటీలో పెద్ద ఎత్తున పాల్గొంటారు.

# అవినాష్ బండారం బయిట పడినట్టేనా



కడప, జనవరి 9, ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు భయపడుతున్నాడు? పోలీసుల విచారణలో పీఏ రాఘవరెడ్డి గుట్టు విప్పేడా? బండారం మొత్తం బయట పెట్టేసి నట్టేనా? ఈ కేసులో అవినాష్‌కు చిక్కులు తప్పవా? అవుననే అంటున్నారు ఆ పార్టీ నేతలు.అధికారంలో ఉన్నప్పుడు ఓ రేంజ్‌లో విరుచుకుపడ్డారు వైసీపీ నేతలు. నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా వ్యక్తులు ఇలా అందర్నీ వినియోగించుకుంది వైసీపీ. దాని ఫలితమే ఇప్పుడు అనుభవిస్తున్నారు. సోషల్ మీడియా కేసులో రేపు ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.రీసెంట్‌గా మంగళవారం మధ్యాహ్నం పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలియగానే వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు. ఒకానొక దశలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.న్యాయస్థానం రాఘవరెడ్డికి ముందస్తు బెయిల్ తోసిపుచ్చింది. వెంటనే రంగంలోకి దిగేశారు పోలీసులు. సాయంత్రం అయినా రాఘవరెడ్డి పోలీసులు విడుదల చేయక పోవడంతో అరెస్ట్ చేశారని వార్తలు జోరందుకున్నాయి. చివరకు రాత్రి 9 గంటల సమయంలో పోలీసులు అతడ్ని విడిచిపెట్టారు. మరోసారి విచారణకు రావాలని పోలీసులు చెప్పినట్టు తెలుస్తోంది. పోలీసుల విచారణలో రాఘవరెడ్డి ఏం చెప్పాడు? విషయాలు చెప్పకుంటే ఎందుకు రాత్రి 9 గంటల తర్వాత విడుదల చేశారు? ఇదే భయం ఎంపీ అవినాష్‌రెడ్డిలో మొదలైంది. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో నిజం చెబితే తాను ఎక్కడ ఇరుక్కుంటోనని బెంబేలెత్తుతున్నాడని కడప వైసీపీ నేతల మాట.రాఘవరెడ్డి అరెస్ట్ తర్వాత అవినాష్‌రెడ్డితో మాట్లాడేందుకు జిల్లాకు చెందిన పార్టీ నేతలు కొందరు వెళ్లారట. పెద్దగా ఎవరితో మాట్లాడటానికి ఇష్టపడలేదని, ఏదో పోగొట్టుకున్నట్లు ఉన్నారని అంటున్నారు. ఈ లెక్కన అవినాష్ కు టెన్షన్ మొదలైందని అంటున్నారు.రాఘవరెడ్డి పోలీసుస్టేషన్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేరుగా అవినాష్ రెడ్డికి దగ్గరకు వెళ్లాడట. స్టేషన్‌లో జరిగిదంతా పూసగుచ్చి మరీ చెప్పాడని అంటున్నారు. పోలీసులు ప్రశ్నించిన అన్ని విషయాలు చెప్పాడా? అసలు మేటర్ దాచాడా?అన్నదే ఆసక్తికరంగా మారింది.ఈ కేసు ఇంకాస్త లోతుల్లోకి వెళ్దాం. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనితలపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో వర్రా రవీందర్‌రెడ్డిని నవంబర్ 11న పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన కడప జైలులో ఉంటున్నాడు.భార్గవరెడ్డి సూచనల మేరకు టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీ నేతలపై అసభ్యకర పోస్టులు పెట్టినట్టు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. రాఘవరెడ్డి నుంచి తనకు కంటెంట్ వచ్చేదని చెప్పాడు. వెంటనే అతడ్ని నిందితుడి గా పేర్కొన్న విషయం తెల్సిందే. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు రాఘవరెడ్డి. కడప న్యాయస్థానం చివరకు హైకోర్టుని ఆశ్రయించినా ఆయనకు ఊరట దక్కలేదు.

# కోళ్లకే కాదు గుడ్లకు డిమాండే

ఒంగోలు జనవరి 9,సంక్రాంతి సమీపిస్తోంది. కోడిపందాలకు శిబిరాలు సిద్ధమవుతున్నాయి. పందెం కోళ్ళు ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నాయి. దీంతో కోస్తాంధ్రలో సందడి నెలకొంటోంది. అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా ఇదే సందడి నెలకొంది. పందెం కోళ్ళకే కాదు.. అవి పెట్టే గుడ్లకు కూడా భలే డిమాండ్. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 700 రూపాయల వరకు పలుకుతోంది ఒక్క గుడ్డు ధర. పందెంకోడి ఏంటి? గుడ్లు పెట్టడం ఏంటి? అని అనుకుంటున్నారు కదా? తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదివావాల్సిందే. ప్రకాశం జిల్లా తీర ప్రాంతంలోని కొత్తపట్నం, సింగరాయకొండలో గుడ్లను జాతి పెట్టలతో పొదిగించి.. పుంజులను ప్రత్యేకంగా సంరక్షిస్తుంటారు. వాటినే పందెం కోళ్ళుగా బరిలో దింపుతారు. కోస్తాంధ్రతో పాటు ఉభయగోదావరిజిల్లాల్లో కోళ్ల పందాలు జరుగుతాయి. కానీ అక్కడి పుంజులను మాత్రం అందించేది ప్రకాశం జిల్లాపందెం కోళ్లలో రకరకాల కోళ్లు ఉంటాయి. వీటిలో ప్రధానంగా తూర్పుకోడి, పెర్విన్ కోడి, భీమవరం కోడి, ఎర్ర మైల, అబ్రాస్ మైల, కాకి నెమలి, తెల్ల నెమలి, నల్లపడ కోడి, కాకి డేగ, ఎర్ర కక్కెర, తెల్ల కోడి, కాకి నెమలి, పెట్టమారు వంటి పుంజులు సంక్రాంతి బరిలో దిగుతాయి. అయితే ఈ పుంజులకు సంబంధించి పుట్టుక వెరైటీగా ఉంటుంది. నల్ల పెట్ట, డేగ పెట్ట, తెల్ల పెట్ట, బూడిద రంగు పెట్ట, అబ్రాసు పెట్ట, కక్కెర పెట్టలు పందెం కోడిపుంజులతో కలవడం ద్వారా.. గుడ్లు పెడతాయి. కానీ ఇది పొదగవు. ఈ గుడ్లను ప్రత్యేక నాటు కోళ్లతో పొదిగిస్తారు. అందుకే ఈ గుడ్డుకు అంత ధర. ఒక్కో గుడ్డు 400 నుంచి 700 వరకు విక్రయిస్తారు. డిమాండ్ బట్టి వీటి ధర పెరిగిపోతుంటుంది. అయితే ఈ గుడ్లు తినే కంటే.. పందెం కోళ్ళుగా తీర్చిదిద్దేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. భరత్ పెరగడానికి అదే కారణం.నాటు కోళ్లతో పొదిగించే క్రమంలో.. గుడ్డు పెట్టిన తర్వాత మూడు వారాలకు పిల్ల అవుతుంది. అప్పటినుంచి రెండేళ్ల పాటు వాటికి ప్రత్యేక ఆహారం పెడతారు. సుమారు ఏడాదిన్నర పాటు రాగులు, సజ్జలు పెడుతుంటారు. తరువాత ఆరు నెలలు కాలం బాదం, ఖర్జూరం, అంజూర్, యాలుక, రసగుల్లా, రంగుల ద్రాక్ష, క్రిస్మస్, నాటు కోడి గుడ్డు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని పెడతారు. కొన్నింటికి పోతు మాంసం కూడా పెడుతుంటారు. దీనిని తినడం ద్వారా పుంజు బలంగా ఉండడమే కాక బరిలో అవతలి పుంజును సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అయితే కొత్తపట్నం, సింగరాయకొండ మండలాల్లో ఇదో కుటీర పరిశ్రమగా మారింది. కొంతమంది కోడిగుడ్లను అమ్ముకుంటూ ఉపాధి పొందుతుండగా.. మరికొందరు పందెం పుంజులను విక్రయించి జీవనం సాగిస్తున్నారు.

# సామినేని స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు...

విజయవాడ, జనవరి 9 ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వైసిపిలో కొత్త తలనొప్పి మొదలైందట. ఎన్నికల ఫలితాల తరువాత ఆ పార్టీని నడిపించే నాయకుడు లేక నియోజకవర్గం నేతలు తలలు పట్టుకుంటున్నారట. ఏరి కోరి మరీ వైసీపీ బాధ్యతలు అప్పగించిన ఉదయభాను పార్టీని వీడడంతో.. చివరికి నియోజకవర్గంలో నడిపించే నాయకుడు లేక.. కొత్త నాయకుడు రాకపోతాడా? అంటూ ఎదురు చూపులు చూస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోట. అలాంటి నియోజకవర్గంలో వైసీపీ జెండాను ఒక్కసారి రెపరెపలాడించి.. ఆ పార్టీ కి నియోజకవర్గంలో ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చారు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్‌లకి వీర విధేయుడైన సామినేని ఉదయభాను . కాంగ్రెస్ పార్టీని వీడి జగన్ పక్షాన చేరిన తర్వాత గత మూడు పర్యాయాలుగా నియోజకవర్గ నాయకుడిగా ఆయనే వైసీపీని నడిపిస్తూ వచ్చారు . 2014 , 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున తన అదృష్టాన్ని పరీక్షించుకున్న సామినేని ఉదయభాను 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ తరఫున గెలిచారు.వైసీపీ జెండాను జగ్గయ్యపేట నియోజక వర్గంలో పార్టీ ఎగరేశామన్న ఆనందం ఉదయభానుకి ఒక్కసారే దక్కింది. 2014 ఎన్నికల్లో వైసీపీ నుంచి సామినేని ఉదయభాను పోటీచేసినా టీడీపీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2019 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీరామ్ తాతయ్యను ఓడించగలిగారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ సామినేని ఉదయభానుకి పరాజయం తప్పలేదు. అంతవరకు బాగానే ఉన్నా 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలవ్వగానే ఉదయభాను వైసీపీకి రాజీనామా చేసి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరి కృష్ణాజిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. దాంతో ఇప్పుడు జగ్గయ్యపేట నియోజకవర్గానికి వైసీపీ నాయకుడు ఎవరు అనే చర్చ మొదలైంది.నియోజకవర్గంలో సామినేని ఉదయభాను పార్టీని వీడటంతతో ఇప్పుడు ఆ పార్టీని నడిపించే నాయకుడు నియోజకవర్గంలో లేరని ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవి ఇవ్వలేదని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో సైతం తిరిగి సీటు కేటాయించే విషయంలో సైతం మీన మేషాలు లెక్కించారని అలకబూనిన సామినేని ఉదయభాను ఎన్నికల ఫలితాలు తర్వాత వైసీపీకి గుడ్ బై చెప్పేసారు. దాంతో నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, వస్తున్న మార్పులతో నియోజకవర్గానికి కొత్త నాయకుడు రాకపోతారా? అని ఆ పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నాయి.నియోజకవర్గంలో బలమైన నేతలుగా టీడీపీ నుంచి ఉన్న ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జనసేన పార్టీలో జాయిన్ అయిన సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవాలంటే జగ్గయ్యపేట లాంటి నియోజకవర్గం లో అన్ని రకాలుగా బలమైన నాయకుడు అవసరమని వైసీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. ఉదయభాను జగ్గయ్యపేటలో కాంగ్రెస్ తరపున రెండు సార్లు, వైసీపీ నుంచి విజయం సాధించారు. శ్రీరాం తాతయ్య టీడీపీ అభ్యర్థిగా మూడో సారి గెలిచారు. అలాంటి లీడర్లు ఇద్దరు ఇప్పుడు మిత్రపక్షాల్లో ఉండటంతో వైసీపీకి సమర్థుడైన నేతను వెతకడం కత్తి మీద సామే అంటున్నారు.సామినేని ఉదయభాను పార్టీ మారినా క్యాడర్ మాత్రం వైసీపీని వదలలేదని లీడర్ గురించి క్యాడర్ వెనకడుగు వేయాల్సిన అవసరం లేదని అ పార్టీ శ్రేణులు అంటున్నాయి. అదేమంటే గత ఎన్నికల్లో కూటమి వేవ్‌లో సైతం వైసీపీ 52 వేల ఓట్లు దక్కించుకుని 16 వేల ఓట్ల తేడాతోనే ఓడిపోయిందని ధీమా వ్యక్తం చేస్తున్నాయి . అంత వరకు బానే ఉన్నా సామినేని ఉదయభాను పార్టీని వీడగానే ఆయన ప్రధాన అనుచరుడు కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ అయిన తన్నీరు నాగేశ్వరావు కు తాత్కాలికంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. శ్రీరామ్ తాతయ్య, సామినేని ఉదయభాను లాంటి నేతలను ఎదుర్కోవడానికి ఆయన సరిపోరన్న అభిప్రాయం వ్యక్తం అవుతుందిఅదలా ఉంటే మార్పులు చేర్పులతో జగ్గయ్యపేట నియోజకవర్గం రాజకీయం ఆసక్తిగా మారింది. శ్రీరాం తాతయ్య, సామినేని ఉదయభాను ఒకప్పుడు కాంగ్రెస్‌లో మిత్రులుగానే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నేతలుగా పని చేశారు. శ్రీరాం తాతయ్య రాష్ట్ర విభజన ఎఫెక్ట్‌తో టీడీపీలో చేరారు. సామినేని ఉదయభాను మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగి అనంతరం వైసీపీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరి అభ్యర్థిగా బరిలోకి తిరిగి రెండుసార్లు ఓటమి చెంది ఒకసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఇప్పుడు ఇద్దరూ కూటమి పార్టీల్లోనే ఉండటంతో రాజకీయ మిత్రులయ్యారు.

వారిద్దరినీ ఎదుర్కొనేంత బలమైన నాయకుడిని జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎవరున్నారా అని వైసీపీ వెతుక్కునే పనిలో పడింది. ప్రస్తుతం జగ్గయ్యపేట వైసీపీలో కన్ఫ్యూజన్ నెలకొన్న పరిస్థితుల్లో కొత్త నాయకుడికి పగ్గాలు అప్పగించాలని, అన్ని విధాలా సమర్థుడైన నాయకుడ్ని తెర మీదకు తీసుకు రావాలని వైసీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. చూడాలి మరి అత్యంత కీలకమైన జగ్గయ్యపేట నియోజకవర్గంలో వైసీపీకి అంత బలం ఉన్న నాయకుడు ఎవరు దొరుకుతారో?

# నేతలకు రెండు సార్లు మాత్రమే పదవులు లోకేష్ క్లారిటీ

కాకినాడ, జనవరి 9, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సీనియర్ నేతలకు క్లారిటీ ఇచ్చారు. ఎవరూ రెండుసార్లు ఒకే పదవిలో ఉండటానికి వీలు లేదని చెప్పారు. వరసగా రెండుసార్లు పదవిలో ఉంటే అంతకంటే ఉన్నత పదవికైనా వెళ్లాలి.. లేదంటే పూర్తిగా ఒక విడత విరామాన్ని ప్రకటించాలని ఆయన చేసిన ప్రకటన సీనియర్లను ఉద్దేశించి చేసినట్లుగానే కనపడుతుంది. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతలు పార్టీకి ఇబ్బందిగా మారారు. నియోజకవర్గాలను వారు వదలరు. అలాగే గెలిచిన తర్వాత మంత్రి పదవుల కోసమో.. మరో ముఖ్యమైన పదవుల కోసమో పట్టుబట్టడం మామూలయి పోయింది. అయితే ఈసారి కొంత చంద్రబాబు యువకులకు కేబినెట్ లో అవకాశం కల్పించారు. అందుకే కొందరు సీనియర్లు గుర్రుగా ఉన్నారు. తమకు పదవులు దక్కలేదన్న ఆక్రోశంతో ఉన్నారు. యనమల రామకృష్ణుడు వంటి నేతలయితే ఒకడుగు ముందుకేసి పార్టీ లైన్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. తూర్పు గోదావరి, నెల్లూరు, రాయలసీమ లోని అనేక జిల్లాల్లో సీనియర్ నేతలు టీడీపీలోనే ఎక్కువగా ఉన్నారు. నెల్లూరు జిల్లాను తీసుకుంటే టీడీపీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మంత్రిపదవి దక్కేది. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో యనమల రామకృష్ణుడు, చిత్తూరు జిల్లాలో గతంలో బొజ్జల, గాలి ముద్దు కృష్ణమ నాయుడు లాంటి వారికి మంత్రి పదవులు దక్కేవి.ఈ ఇద్దరు దివంగతులు కావడం వల్లనే కొత్త వారికి అవకాశం లభిస్తుంది. శ్రీకాకుళం జిల్లాలో అచ్చెన్నాయుడు, కళావెంకట్రావు వంటి వారికి మాత్రమే పదవులు లభించేవి.. కానీ ఈసారి సంప్రదాయాన్ని చంద్రబాబు పూర్తిగా మార్చేశారు. అచ్చెన్నాయుడుకు మాత్రం పదవి ఇచ్చారు. విజయనగరం జిల్లాలో సీనియర్ నేతలున్నప్పటికీ కొందరికి టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరించారు. గెలిచిన తర్వాత మంత్రి పదవులకు కూడా దక్కలేదు. మొన్నటి కేబినెట్ లోనే లోకేష్ చెప్పిన ఈ విధానాన్ని దాదాపు అమలు చేయడంతో సీనియర్ నేతలకు ఎవరికీ పదవులు దక్కలేదు. గుంటూరు జిల్లాలో పత్తిపాటి పుల్లారావు వంటి నేతలను కూడా పక్కన పెట్టారు.దీంతో లోకేష్ జమానా మొదలయిందన్న కామెంట్స్ ఎక్కువగా వినిపించాయి. సీనియర్ నేతలను పక్కన పెడుతున్నారన్న ప్రచారం ఆ పార్టీలో కిందిస్థాయి నుంచి బాగా బలపడిం. తాజాగా లోకేష్ ఇచ్చిన క్లారిటీతో ఒకవ్యక్తికి రెండుసార్లు మాత్రమే పదవి వస్తుందని చెప్పడంతో ఒకింతగా ఆశావహులు పార్టీ బలోపేతం కోసం పనిచేసే అవకాశాలున్నాయి. ముఖ్యంగా యువత ముందుకు రావాలనే ఈ రకమైన కామెంట్స్ ను లోకేష్ చేసినట్లు కనపడుతుంది. అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి వంటి నియోజకవర్గాలలో ఆయనను తప్పించి మరొకరికి టిక్కెట్ లభించే ఛాన్స్ లేదని భావించి పార్టీ కార్యకర్తగానే తాము ఎల్లకాలం పనిచేయాలన్న ధోరణిలో ఉన్న వారికి లోకేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త ఆశలను చిగురింప చేశాయనే చెప్పాలి. యువతను ఆకట్టుకునేందుకు, పార్టీలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు లోకేష్ వ్యాఖ్యలు మరింతగా ఉపయోగపడతాయనడంలో ఎటువంటి సందేహం లేదు.

# కేసీఆర్ మిస్సింగ్ ప్రకటనల కలకలం

హైదరాబాద్, జనవరి 9, : బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ బీజేపీ భారీ షాకిచ్చింది. ఏకంగా మాజీ సీఎం కేసీఆర్ కనిపించడం లేదంటూ, ఓ పోస్టర్ ను రిలీజ్ చేసిన బీజేపీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తెలంగాణ ఎన్నికల అనంతరం మాజీ మంత్రి కేసీఆర్ పార్టీ వ్యవహారాలు చూస్తున్నట్లుగా భావించవచ్చు. కానీ ఒక్కసారి మాత్రమే అసెంబ్లీ వైపుకు వచ్చిన కేసీఆర్, మరలా అటువైపు కూడ రాలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు వస్తారని అందరూ భావించారు కానీ అలా జరగలేదు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాపం తెలిపేందుకు స్పీకర్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అందుకు కూడ కేసీఆర్ గైర్హాజరయ్యారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు మాత్రం ఆరోజు తప్పక వస్తారని కూడ భావించారు. కానీ కేసీఆర్ రాకపోవడంతో, పార్టీ నేతలు కూడ షాక్ కు గురయ్యారట. ఎన్నికల సమయం నుండి కేసీఆర్ కంటే కేటీఆర్ స్పీడ్ పెంచి పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు. అంతలోనే ఎమ్మెల్సీ కవితకు కూడ బెయిల్ రావడంతో వీరిద్దరూ, జిల్లాల పర్యటనలు కూడ సాగిస్తున్నారు. తాజాగా ఫార్ములా ఈ కార్ రేస్ కు సంబంధించి కేటీఆర్ పై కేసు కూడ నమోదైంది. ప్రస్తుతం ఈ విషయం న్యాయస్థానం వరకు వెళ్ళింది.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేసీఆర్ బయటకు వస్తారని అందరూ భావించారు. అంతేకాదు పలుమార్లు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి కూడ పలుమార్లు బహిరంగ సభ వేదికల ద్వార కోరారు. తమ ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని కూడ సీఎం కోరారు. వాటికి కేసీఆర్ నుండి ఎటువంటి స్పందన కనిపించకపోగా, కేటీఆర్ మై హూనా అంటూ స్పందించారు. తాజాగా ఇదే విషయంపై బీజేపీ ఓ ట్వీట్ చేసింది.పదేళ్లు అధికారం అనుభవించిన మాజీ సీఎం కేసీఆర్ కనుబడుట లేదని, ఆయన హోదా ప్రతిపక్ష నేత అంటూ పోస్టర్ ను బీజేపీ విడుదల చేసింది. తెలంగాణను పదేళ్లు దోచుకొని, ప్రజలు ఓడిస్తే ప్రతిపక్షంలో కూడ కూర్చోకుండ కాంగ్రెస్ ను ప్రశ్నించకుండ ఉన్నట్లు పోస్టర్ లో ప్రచురించారు. బీజేపీ సోషల్ మీడియా ద్వార విడుదలైన ఈ పోస్టర్ ఇప్పుడు వైరల్ గా మారింది. మరి దీనికి బీఆర్ఎస్ రిప్లై ఎలా ఉంటుందో వేచిచూడాలి.

## తొక్కిసలాటలో శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుల మృతిపై మాజీ సీఎం వైయస్.జగన్‌గ్భ్రాంతి

తాడేపల్లి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ దర్శనంకోసం తిరుపతిలో టోకెన్లు జారీచేస్తున్న కేంద్రం వద్ద తొక్కిసలాటలో భక్తులు మరణించడంపై మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఐదుగురు మహిళలు..ఒకరు పురుషుడు





తిరుపతి తొక్కిసలాటలో 40 మంది గాయపడ్డారు. 28 మందిని రుయా ఆసుపత్రికి తరలించారు.12 మందిని సిమ్స్ ఆస్పత్రికి తరలించారని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వెల్లడించారు. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 28 మందిలో నలుగురు, సిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 12 మందిలో ఇద్దరు మృతి చెందారు. మృతిచెందిన ఆరుగురిలో ఐదు మంది మహిళలు ఉండగా ఒకరు మాత్రమే పురుషుడు. ఇరువురిని మాత్రమే గుర్తించడం జరిగింది. మరో నలుగురిని చిరునామా తెలియాల్సి ఉందని అయన అన్నారు.తిరుపతి తొక్కిసలాట క్షతగాత్రుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు చేసారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్: 08772236007.

## లీడర్లు కావలెను..
## సాగర తీరంలో వైసీపీ వెతుకులాట

విశాఖపట్టణం, జనవరి 9, రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన భీమిలి నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ ఇటీవల పార్టీకి రాజీనామా చేశారు. అప్పటి నుంచి భీమిలిలో వైసీపీని నడిపించే నాయకుడు లేరు. అలాగే విశాఖ ఈస్ట్‌లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎంవీవీ సత్యనారాయణ పార్టీని వీడలేదు. అలాగని యాక్టివ్‌గా లేరు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వ్యాపార, వ్యవహారాలు చక్కబెట్టుకుంటున్నారు. అలాగే గాజువాక నియోజకవర్గంలో పోటీ చేసిన ఓడిన గుడివాడ అమర్..నియోజకవర్గాన్ని వదిలేశారు. అంతకుముందు ఇంచార్జ్‌గా ఉన్న తిప్పల నాగిరెడ్డి వయోభారంతో యాక్టివ్ కాలేకపోతున్నారు.అనకాపల్లి నియోజకవర్గంలో ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జరిగిన అనూహ్య పరిణామాలతో మలసాల భరత్ అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత ఆయన పత్తా లేకుండా పోయారు. దీంతో అనకాపల్లి శ్రేణులకు నాయకుడు లేక క్యాడర్ అనాథలా మారింది. అలాగే పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన గొల్ల బాబూరావు రాజ్యసభకు వెళ్లిపోయారు.ఎన్నికల్లో రాజాం నుంచి వచ్చి పోటీ చేసిన కంబాల జోగులు ఓటమి తర్వాత అంటీ ముట్టనట్లు ఉంటున్నారు. స్థానికేతరుడు కావడంతో అప్పుడప్పుడు వస్తుపోతున్నారు తప్ప శ్రేణులకు అండగా ఉండటం లేదనే వాదన ఉంది. ఇక యలమంచిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి కన్నబాబు రాజు ఓడిపోయారు. ఆయనకు వయోభారంతో యాక్టివ్‌గా లేరు. నియోజకవర్గంలో తనకు పట్టున్నందున తన కుమారుడు సుకుమార వర్మకు పగ్గాలు అప్పగించాలని కోరుతున్నారు.ఇలా ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇలా అరడజను నియోజకవర్గాలకు వైసీపీని నడిపించే నాథుడు కరువయ్యాడు. దీంతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు, ఇబ్బందులకు గురవుతున్నారు. కూటమి నేతలకు తాము టార్గెట్ మారిన నేపథ్యంలో సమస్యలు చెప్పుకునేందుకు..తమకు కనీసం నాయకుడు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓ వైపు రెడ్ బుక్ పేరుతో స్థానికంగా ఉన్న కూటమి నేతలు టార్గెట్ చేస్తుండటంతో తమకు మానసిక స్థైర్యం ఇచ్చే నాయకుడు లేకపోవడంతో అల్లాడుతున్నారు. ముఖ్యంగా యలమంచిలి, పాయకరావుపేట, విశాఖ ఈస్ట్, భీమిలి నియోజకవర్గాల్లోని కార్యకర్తలు తీవ్ర ఆందోళనలో ఉన్నారట.ఎన్నికల్లో ఓడినప్పటికీ కాస్తో కూస్తో పట్టున్న ప్రాంతాల్లో కూడా లోకల్ లీడర్లకు అండ కరువైంది. గ్రామాల్లోనూ, స్థానికంగా వైసీపీ వర్గీయులుగా ముద్రపడినవారు ధైర్యంగా ఏ అంశానికి బయటకు రాలేకపోతున్నారు. ఏదైనా జరిగితే ఎవరు చూసుకుంటారనే భయం వెంటాడుతోందట. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే ఇటీవల వైసీపీ చేపట్టిన నిరసనలు.కరెంట్ చార్జీలు పెంపు, అన్నదాతకు అండగా వైసీపీ అంటూ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన కార్యక్రమాలు సక్సెస్ కాకపోవడానికి నియోజకవర్గ స్థాయిలో నాయకుడు లేకపోవడమే అంటున్నారు. ఒక ఇంచార్జ్ అంటూ ఉంటే కష్టమో..నష్టమో ఆయన వెంట నడిచే అవకాశం ఉంటుంది. ఏ దిక్కూ లేకపోతే ఎక్కడికి పోతామంటూ క్యాడర్ నిట్టూర్చుతున్నారు.పార్టీ అధినేత జగన్ విశాఖ జిల్లాలో పలు నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లను నియమించారు. కానీ ఈ అరడజను స్థానాలపై దృష్టి పెట్టడం లేదంటున్నారు కార్యకర్తలు. అంతేగాక ఇటీవల వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సమావేశాలు పెట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుతున్నా..నాయకుడు లేకుంటే తాము ఏం చేస్తామని ఎదురు ప్రశ్నిస్తున్నారట.పోనీ నియోజకవర్గ స్థాయిలో నాయకుడు లేకున్నా జిల్లాస్థాయిలోనైనా సరే ఎవరైనా ఉన్నారంటే అదీ కూడా గగనంగా మారిందట. పొరుగు జిల్లాకు చెంది విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బొత్ససత్యనారాయణను అతికష్టం మీద కలుసుకుని బాధలు చెప్పుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు.అయితే వైసీపీకి నియోజకవర్గాల్లో నాయకులు లేని దుస్థితిపై రాజకీయవర్గాల్లోనూ జోరుగా చర్చ సాగుతోంది. అస్సలు నియోజకవర్గ స్థాయిలో పార్టీని నడిపించే సమర్థత ఉన్న నేతలు లేక జగన్ వదిలేశారా..? ఇప్పుడే ఇంచార్జ్‌లను నియామకం అవసరం లేదని ఖాళీగా ఉంచేశారా అన్న చర్చ జరుగుతోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో వైసీపీ అధినేత ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..

## ఆయన గానం స్వరరాగ గంగా ప్రవాహం

### -నేడు గాన గాంధర్వుడు కెజె యేసుదాసు జన్మదినం



ఆయన గానం స్వరరాగ గంగా ప్రవాహం. ఆయన పాడుతుంటే.. దేవతలు సైతం తన్మయత్వంల పొందుతారు..ఆయనే
గాన గాంధర్వుడు కెజె యేసుదాసు.
కట్టస్సేరి జోసెఫ్ యేసుదాస్ 1940 జనవరి 10న కేరళ లోని కొచ్చిలో ఓ క్యాథలిక్ కుటుంబానికి చెందిన అగస్టీన్ జోసెఫ్, ఎలిజిబెత్ జోసెఫ్ దంపతులకు జన్మించాడు. అతని తండ్రి మలయాళ శాస్త్రీయ సంగీత గాయకుడు, రంగస్థన నటుడు. అతనికి నటునిగా, భాగవతార్ గా ఆయనకు మంచి పేరుండేది. ఆయనకు మంచి ప్రతిభ ఉన్నా ఆర్థికంగా మాత్రం వెనుకబడి ఉండేవారు. యేసుదాసు తన ఐదుగురు పిల్లలలో పెద్దవాడు, అతని తరువాత ముగ్గురు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు ఉన్నారు.
కె జె ఏసుదాసు భారతీయ శాస్త్రీయ సంగీత కళాకారుడు, భారతీయ సినిమా నేపథ్య గాయకుడు. అతను భారతీయ శాస్త్రీయ, భక్తి, సినిమా పాటలు పాడాడు. అతను తన ఐదు దశాబ్దాల కళా జీవితంలో వివిధ భారతీయ భాషలైన మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, బెంగాలీ, ఒరియా భాషలతో పాటు అరబిక్, ఆంగ్లం, లాటిన్, రష్యన్ భాషలలో సుమారు 80వేల పాటలను పాడాడు. అతనిని గాన గంధర్వన్ గా కూడా పిలుస్తారు. అతను అత్యంత బహుముఖ, ఆల్ టైమ్ గ్రేటెస్ట్ ఇండియన్ సింగర్ గా పరిగణించబడ్డాడు. అతను భారతీయ భాషలలో పంజాబీ, అస్సామీ, కొంకణి, కాశ్మీరీ భాషలు తప్ప అన్ని భారతీయ భాషలలో కూడా పాటలు పాడాడు. అతను 1970, 1980 లలో అనేక మలయాళ చలనచిత్ర పాటలను కూడా కూర్చాడు. అతను ఉత్తమ పురుష నేపథ్య గాయకునిగా జాతీయ పురస్కారాలను ఎనిమిది సార్లు, దక్షిణాది ఫిలిం ఫేర్ పురస్కారాలను ఐదు సార్లు, ఉత్తమ నేపథ్య గాయకునిగా రాష్ట్ర పురస్కారాన్ని నలభై మూడు సార్లు అందుకున్నాడు. రాష్ట్ర పురస్కారాలను అందించే ప్రభుత్వాలలో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగల్ రాష్ట్రాలు కూడా ఉన్నాయి. అతను 1975లో పద్మశ్రీ పురస్కారాన్ని, 2002లో పద్మ భూషణ్ పురస్కారాన్ని, 2017లో భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్ను కూడా అందుకున్నాడు. అతను ఐదు దశాబ్దాలలో 80,000 పాటలు పాడినందుకు గాను 2011లో సి.ఎన్.ఎన్-ఐ.బి.ఎన్ అత్యుత్తమ సాధన పురస్కారాన్ని అందుకున్నాడు. 2006లో చెన్నైలోని ఎ.వి.ఎం స్టుడియోలో ఒకే రోజు నాలుగు భారతీయ భాషలలో 16 సినిమా పాటలను పాడాడు. దాదాపు 14 భాషల్లో సినిమాలు, ప్రైవేటు ఆల్బంలు, భక్తిరస గీతాలు కలుపుకుని సుమారు లక్షకుపైగా పాటలు పాడిన సింగింగ్ లెజెండ్ ఆయన. శబరిమల ఆలయంలో స్వామివారికి రోజూ పవళింపు సేవ సమయంలో ఈ మహా గాయకుడు పాడిన జోలపాటనే వినిపిస్తారు. స్వామివారి పవళింపు సేవ వేళ పాడే 'హరివరాసనం' పాట ఎంతో గుర్తింపు పొందింది.

## టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి

**x తొక్కిసలాట.. ఎవరి పాపం - ఎవరికి శాపం..?**

**స్వామివారి భక్తుల మరణం బాధాకరం..**

**x వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి..**

**x తిరుమలలో ఏర్పాట్లులో లోపాలు లేకుండా చూడాలి**

**x బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్..**

తిరుమల స్వామి వారి వైకుంఠ ద్వారా దర్శనం కోసం వచ్చిన భక్తుల తోపులాట, తొక్కిసలాట కారణంగా ఆరుగురు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమని.., బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.. స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు వస్తారని ముందుగానే అంచనా ఉన్నప్పటికీ.. టీటీడీ పాలకమండలి, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఇది తగదని పేర్కొన్నారు.. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు.. అధికార పార్టీ పెద్దలు, ప్రజా ప్రతినిధుల సేవలో తరిస్తూ, సామాన్య భక్తుల మరణాలకు పరోక్షంగా కారణమైన టీటీడీ పాలకమండలి మొత్తం రద్దు చేయాలని.., చైర్మన్ వెంటనే తప్పుకోవాలని ఆర్సీవై డిమాండ్ చేశారు ఈ మేరకు బుధవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.. "టీటీడీ అధికారులు కానీ, పాలకమండలి కానీ.. ఉత్తుత్తి ప్రచారానికి ఇస్తున్నంత సమయం ఏర్పాట్ల కోసం ఇవ్వలేదు అనిపిస్తుంది. టోకెన్లు జారీ కేంద్రాలు సమాచారం సరిగా లేదు, లక్షలాది భక్తులకు తగిన ఏర్పాట్లు లేవు, భక్తుల భద్రత విషయంలో ఏమరుపాటు తగదు.. ఇంకా దర్శనాలు ఆరంభం కాకుండానే ఈ ఘటన జరగడం దురదృష్టకరం.. మృతుల కుటుంబాలకు టీటీడీ తరపున ఆదుకోవాలి.. వీలైతే వారి కుటుంబ సభ్యులకు టీటీడీలో ఉద్యోగాలు ఇవ్వాలి.. అలాగే రానున్న రోజుల్లో ఏ ఒక్క ప్రాణము పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత మొత్తం టీటీడీ పాలకమండలి, ప్రభుత్వంపై ఉంది.. దీనిలో ఏమాత్రం అలసత్వం తగదు.. వైకుంఠ ద్వారా దర్శనాలు జరిగినన్ని రోజులు మరింత అప్రమత్తంగా ఉంటూ.. వీఐపి తాకిడి, సేవ తగ్గించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఆశిస్తున్నాను" అని రామచంద్ర యాదవ్ ప్రకటన జారీ చేశారు...!!

## తొక్కిసలాటకు కారణం ఏమిటీ



తిరుమల జనవరి 9, వైకుంఠ ద్వార దర్శన కోసం పది రోజులపాటు నిర్వోహిస్తామని విస్తృతంగా ప్రచారం చేసిన టీటీడీ ఏర్పాట్ల విషయంలో మాత్రం శ్రద్ధ తీసుకోలేదని భక్తులు విమర్శలు చేస్తున్నారు. ఉదయం నుంచి ఈ టోకెన్ల కోసం ఎదురు చూస్తున్న భక్తులు కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు. హోల్డింగ్ పాయింట్ల వద్ద వేల మంది నిలిపేశారు. సాయంత్రానికి వారందరినీ ఒక్కసారి ఓపెన్ చేయడంతో తోపులాట జరిగింది. ఉదయం నుంచి టోకెన్ల కోసం ఎదురు చూస్తున్న వారని కౌంటర్లకు విడిచిపెట్టారు. దీనికి తోడు ఉదయం నుంచి ఇస్తారనుకున్న టికెట్లు జనాన్ని కంట్రోల్ చేయడానికి ముందుగానే ఇవ్వడం ప్రారంభించారు. ఇదే విషయం తెలియడంతో మరింత ఆందోళనకు గురయ్యారు. ఇదే విషయం పోలీసులకు చెప్పలేదు. అన్ని ప్రాంతాల్లో ఉన్న హోల్డింగ్ పాయింట్ల వద్ద భారీగా జనం రాకతో పరిస్థితి కంట్రోల్ తప్పింది. ఇంతలో టికెట్లు ఇస్తున్నారని తెలియడంతో భక్తులు వాటిని దక్కించుకోవడానికి పరుగులు పెట్టారు. ఇలా అందర్నీ ఒకేసారి వదలడంతో తోపులాట జరిగింది. ఇలాంటి సమయంలో కింద పడిన భక్తులను తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అధికారులకు, పోలీసులకు మధ్య సమన్వయ లోపం కనిపిస్తోందని భక్తులు చెబుతున్నారు. గతంలో ప్రత్యేక గదుల్లో ఉంచి టికెట్లు ఇచ్చే వాళ్లని చెబుతున్నారు. అదే పద్ధతిని కొనసాగించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వరుస రైతుల ఆందోళనల వెనుక రాజకీయమా...

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది.పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి రైతు నేత, క్యాన్సర్ వ్యాధి గ్రస్తుడు 70 ఏళ్ల జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిరవధిక నిరశన దీక్ష చేపట్టడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. . పంజాబ్ హర్యానా సరిహద్దు లోని ఖనౌరీ శిబిరం వద్ద ఆయన దీక్ష ప్రారంభించడంతో రైతులు గత కొన్నాళ్లుగా సాగిస్తున్న ఆందోళన కొత్త మలుపు తిరిగి మరింత బలోపేతం అయింది. రానురాను ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో సమీప ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయని పంజాబ్ ప్రభుత్వం చేతులెత్తేసిందిఇదే సమయంలో దల్లేవాల్ నిరశన దీక్షకు సుప్రీం కోర్టు జోక్యంతో బ్రేక్ పడుతోందన్న తప్పుడు అభిప్రాయం దుమారం రేపింది.

ఈ అపనింద పడడంతో పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు మందలించింది. తాము దల్లేవాల్ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నాం తప్ప ఆయన నిరశన దీక్షకు ఎక్కడా బ్రేకు వేయలేదని వైద్యం తీసుకుంటూ నిరశన దీక్ష సాగించవచ్చని స్పష్టం చేసింది. ఇది అందరికీ తెలియజెప్పాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. ఇదిలా ఉండగా తమ డిమాండ్లకు కేంద్రం ఒప్పుకుంటేనే దల్లేవాల్ నిరసన దీక్షను విరమిస్తారని రైతు నాయకులు సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు పంటలకు కనీస మద్దతు ధరకుచట్టబద్ధత , మూడు వ్యవసాయ చట్టాలపై గతంలో ఆందోళన సాగించిన రైతులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం ఇవన్నీ నెరవేర్చాలని సంయుక్త కిసాన్ మోర్చా, భారతీయ కిసాన్ యూనియన్( ఏక్తా యుగ్రహాన్ ) తదితర ప్రధానవ్యవసాయ సంఘాలు ఎంతగా అభ్యర్థించినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి చొరవ కనిపించ లేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి హామీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీ పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకోవడం రైతులపై కపట ప్రేమ నాటకమే.

అమోనియం పాస్ఫేట్ ఎరువుపై అదనపురాయితీ కింద రూ. 3850 కోట్ల వరకు వన్‌టైమ్ ప్యాకేజీగా ఇవ్వడానికి నిర్ణయించినట్టు ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. ఇక ప్రధాని మోడీ అమాంతం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ప్రగల్భాలు పలుకుతున్నారు. సేద్యానికి ఎరువులు అవసరమే కానీ, పండించిన పంటలే గిట్టుబాటు ధరకు అమ్ముడు పోనప్పుడు ఎరువుల సబ్సిడీ వల్ల రైతులకు ఏం కలిసివస్తుంది ? గతంలో కేంద్రం తీసుకొచ్చిన సాగు చట్టాలను నిరసిస్తూ రైతులు సాగించిన ఉద్యమాన్ని కేంద్రం ఎంతగా ఉక్కుపాదం మోపి అణగదొక్కిందో, ఎలా నేరస్థులను చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు రైతులపై ప్రేమ నటించడం పిల్లి రొయ్యల మొలతాడు కట్టుకుని రుద్రాక్షమాలలు ధరించిన సామెత గుర్తుకు వస్తుంది. ఆనాడు రైతుల ఆగ్రహానికి బెంబేలెత్తిన మోడీ సర్కారు అప్పటికప్పుడు ఆ మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసినట్టు ప్రకటించి చేతులు దులుపుకుంది. కానీ మళ్లీ దొడ్డిదారిన ఆ మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశ పెట్టేందుకు పావులు కదుపుతోందని వార్తలు వస్తున్నాయి.ఈ చట్టాలపై కొత్తగా అభిప్రాయాల సేకరణకు అన్ని రాష్ట్రాలకు కొత్తపాలసీ కాపీలు పంపారని ఆప్ అధినేత కేజ్రీవాల్ ఆరోపిస్తుండటంలో వాస్తవం లేకపోలేదు.

నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆన్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీని ఇటీవల కేంద్రం ప్రకటించింది. దీనిని దృష్టిలో పెట్టుకునే కేజ్రీవాల్ దాని గుట్టుబయటపెట్టారు. అయితే విధానపరమైన అంశాలు, శాంతిభద్రతలు, రాజకీయాలు ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నప్రస్తుత పరిస్థితుల్లో సుప్రీం కోర్టు విధించిన గడువు , మార్గదర్శకాలు ఏ విధంగా ప్రభావం చూపిస్తాయో అన్నది చర్చకు వస్తోంది. కోర్టులు ఇందులో జోక్యం చేసుకొనే సంగతి ఎలా ఉన్నా ప్రభుత్వాలు మాత్రం తమవంతు బాధ్యతగా, ఇలాంటి ఆందోళనలకు పరిష్కారం చూపించడమే సమంజసం.

రైతుల డిమాండ్లు ప్రభుత్వం ముందు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్నాయి. వ్యవసాయ సంక్షోభం బహుముఖాలుగా వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో నెలలు, సంవత్సరాల పాటు శాశ్వతంగా రైతులు ధర్నాలు, నిరసనలు కొనసాగించడం , ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దేశానికి నష్టమే. దల్లేవాలా దీక్ష విరమించాలని వస్తున్న అభ్యర్థనలను ఆయన మద్దతుదారులు పక్కన పెడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలా అభ్యర్థనలు చేస్తున్నవారు ప్రభుత్వ ఏజెంట్లన్న ముద్ర పడుతోంది. అలాగే కొందరి ఒత్తిళ్ల వల్ల దల్లేవాల్ దీక్షను కొనసాగిస్తున్నారన్న ఆపోహలకు తావీయరాదు. దల్లేవాల్ ఒంటరిగా దీక్ష చేయడం కన్నా ఉమ్మడిగా కొంతమంది రైతులతో కలిసి దీక్ష కొనసాగించడం ఆయన ఆరోగ్యానికి భద్రత కలిగిస్తుందని కొందరు రైతు నాయకులు సలహాలు ఇస్తున్నారు. వీటిని దల్లేవాల్ వర్గీయులు పరిశీలన లోకి తీసుకోవడం అవసరం. ఈ పరిస్థితుల్లో దల్లేవాలా ఆరోగ్యానికి ఎలాంటి ముప్పుకలగబోదని . హర్యానా, పంజాబ్ , కేంద్ర ప్రభుత్వాలు భరోసా ఇవ్వడం తక్షణ కర్తవ్యం. ఎన్‌పీఎఫ్‌ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. ఏది ఏమైనా ఈ పాలసీని వ్యతిరేకించి తీరుతామని రైతులు భీష్మించుక్కూర్చున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని ఆ సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు.

ఇదిలా ఉండగా, రైతులతో చర్చలు ఎప్పుడు ప్రారంభిస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాను మీడియా ప్రశ్నించగా, సుప్రీం కోర్టు సూచనల మేరకు తమ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వెల్లడించారు. అంటే కేంద్ర అధిష్ఠాన కటాక్షం పైనే అంతా ఆధారపడి ఉందన్న మాట!

## ఢిల్లీలోని సీఎం బంగ్లాపై రాజకీయం

న్యూఢిల్లీ, జనవరి 9, (న్యూస్ పల్స్)ప్రస్తుతం ఢిల్లీ ముఖ్యమంత్రి నివాసం దగ్గర హైడ్రామా కొనసాగుతోంది. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పుడు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉంది. మరోవైపు ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతోంది. ఢిల్లీ ఎన్నికల్లో గెలవడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం అధికారిక బంగ్లాను విలాసవంతంగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారని బీజేపీ ఆరోపణలకు గుప్పిస్తుంది. ఈ సందర్భంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియా ప్రతినిధులతో కలిసి బంగ్లా వద్దకు చేరుకుని, 'మేము నిజం చూపిస్తాం' అని అన్నారు. అయితే, శాంతిభద్రతల సమస్యల కారణంగా పోలీసులు వారిని ఆపారు. పోలీసులు తమను ఎందుకు ఆపుతున్నారని అడుగుతూ ఆప్ నాయకులు ఆందోళనకు దిగారు. ఢిల్లీ సీఎం బంగ్లాలో బంగారు టాయిలెట్, స్విమ్మింగ్ పూల్, మినీబార్ ఉన్నాయని బిజెపి ఆరోపిస్తుంది. అంతకుముందు మంగళవారం ఢిల్లీ సీఎం అతీషి తనకు సీఎం బంగ్లాను లాక్కున్నారని ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రులకు బంగ్లాలు ఎలా కేటాయిస్తారో తెలుసా?ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నారు. పోలీసులు వారిని ఎక్కడ అడ్డుకున్నారు. సాక్షాత్తూ సీఎం నివాసాన్ని శీష్ మహల్ అని, సీఎం నివాసంలో బంగారంతో తయారు చేసిన టాయిలెట్, బార్, స్విమ్మింగ్ పూల్ ఉన్నాయని ఆరోపణలను బట్టబయలు చేసేందుకు ఆప్ పార్టీ నేతలు సీఎం సభకు వెళ్లారు. పోలీసులు అడ్డుకోవడంతో ఆప్ నేతలు సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ సీఎం నివాసం ఎదుట నిరసనకు దిగారు. రెండోసారి కూడా తనకు సీఎం నివాసం ఇవ్వలేదని, తనను నివాసం నుంచి గెంటేశారని గతంలో సీఎం అతిషి పేర్కొన్నారురాజధాని ఢిల్లీలో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో సహా మంత్రులందరికీ బంగ్లాలను కేటాయిస్తుంది. అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా తర్వాత అతిషి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (పిడబ్ల్యుడి) వారికి సివిల్ లైన్స్, 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ముఖ్యమంత్రి నివాసాన్ని కేటాయించింది. అయితే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నివాసం ఆమ్ ఆద్మీ పార్టీ, భారతీయ జనతా పార్టీల మధ్య రాజకీయ సమస్యగా మారింది. దీనికి సంబంధించి రెండు పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. సీఎం అతిశికి రెండుసార్లు సీఎం నివాసం కేటాయించినా తీసుకోలేదని బీజేపీ ఆరోపించింది.అన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాల కేటాయింపు కోసం శాఖలు ఉన్నాయి. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌తో సహా అనేక రాష్ట్రాల్లో. ఇది రాష్ట్ర రెవెన్యూ శాఖ బాధ్యత. ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాలను కేటాయించేది రాష్ట్ర రెవెన్యూ శాఖ ..

## భారత్ మెట్రో... నయా రికార్డ్...

న్యూఢిల్లీ, జనవరి 9, (న్యూస్ పల్స్)ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది.ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో, ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు.వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలోమీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది. అదనంగా, మరో 28 నగరాల్లో మరో 997 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ నిర్మాణంలో ఉంది. మెట్రో ప్రాజెక్టులతో పాటు, భారతదేశం ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్ లో కూడా పెట్టుబడి పెడుతోంది. ఇది ప్రధాన నగరాలు, పట్టణ కేంద్రాలను కలుపుతూ ఏకీకృత పట్టణ చలనశీలత పర్యావరణ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ కనెక్టివిటీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని భావిస్తోంది ఖీఖీమీ.పట్టణీకరణలో ఒక సంచలనాత్మక ఆవిష్కరణ 'వన్ నేషన్ వన్ కార్డ్' కార్యక్రమం. మార్చి 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఔఅఓఅ) ఒకే కార్డుతో మెట్రో, రైలు, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో అతుకులు లేని ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ఈ చొరవ లక్షలాది మంది ప్రయాణికులకు ప్రజా రవాణాను సులభతరం చేయడం, ఏకీకృతం చేయాలనే ప్రభుత్వ దృక్పథానికి ఉదాహరణ.మెట్రో నెట్‌వర్క్, పట్టణ రవాణా వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు స్థిరమైన, సమర్థవంతమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహించడానికి ఒక పెద్ద దృష్టిలో భాగం. 2025 నాటికి, దాదాపు 2,000 కిలోమీటర్ల మెట్రో రైలు 51 నగరాల్లో పని చేయడం లేదా నిర్మాణంలో ఉండటంతో, భారతదేశం అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా స్థిరపడుతుంది. పట్టణ వాసులకు వేగవంతమైన రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న మెట్రో నెట్‌వర్క్, వినూత్న అర్బన్ మొబిలిటీ సొల్యూషన్‌లు నగరాల పనితీరును మారుస్తున్నాయి. సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్టణ నివాసితులకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తుంది. ప్రయాణాన్ని వేగంగా, మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ పట్టణ చైతన్యాన్ని పునర్నిర్వచించే దిశగా భారతదేశం ప్రతిష్టాత్మక ప్రయాణం ప్రారంభం మాత్రమే.

## రెండు రోజుల్లో రూ.71 వేల కోట్ల లాభం

ముంబై, జనవరి 9, (న్యూస్ పల్స్) దేశంలోని అతిపెద్ద కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు మరోసారి ఊపందుకున్నాయి. గత రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4 శాతానికి పైగా ఎగిశాయి. కంపెనీకి చెందిన 36 లక్షల మంది వాటాదారులు భారీ లాభాలను ఆర్జించారు. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.71 వేల కోట్లు పెరిగింది. ఆ తర్వాత దేశంలోనే అతిపెద్ద కంపెనీ మార్కెట్ క్యాప్ మరోసారి రూ.17 లక్షల కోట్లు దాటింది. గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. ఇన్వెస్టర్లకు కంపెనీ షేర్లు నష్టాలను కలిగించడం కొన్నాళ్ల తర్వాత కనిపించింది. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ గణాంకాలు ఎలా కనిపిస్తున్నాయో చూద్దాం.ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు వరుసగా రెండో రోజు కూడా పెరిగాయి. అది కూడా ట్రేడింగ్ రోజులో సెన్సెక్స్, నిఫ్టీలు పూర్తి ఒత్తిడిలో ఉన్నప్పుడు కూడా రిలయెన్స్ షేర్లు లాభాలను చూశాయి. స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.70 శాతం లాభంతో రూ.1,262 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సెషన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు కూడా రూ.1,270.70 వద్ద గరిష్ట స్థాయికి చేరాయి. అయితే, కంపెనీ షేర్లు ఒక రోజు ముందు రూ.1,240.90 వద్ద ముగియగా, బుధవారం రూ.1,251.20 వద్ద పెరుగుదలతో ప్రారంభమయ్యాయి. ముగింపు ధరను బట్టి లెక్కిస్తే, రెండు రోజుల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లలో 3.59 శాతం పెరుగుదల కనిపించింది. బుధవారం గరిష్ఠ స్థాయి నుంచి లెక్కిస్తే, రెండు రోజుల్లో కంపెనీ షేర్లు 4.30 శాతం వరకు పెరిగాయి. సోమవారం కంపెనీ షేర్లు రూ.1,218.20 వద్ద ముగియగా, బుధవారం కంపెనీ షేర్లు రూ.1,270.70కి చేరాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లలో రూ.52.5 పెరుగుదల కనిపించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో కంపెనీ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. కంపెనీ షేరు మాత్రం 52 వారాల గరిష్ఠ స్థాయి కంటే 21.56 శాతం దిగువన ట్రేడవుతోంది. అంటే కంపెనీ షేర్లు ఇప్పటికీ రికార్డు స్థాయి కంటే రూ.346.95 దిగువన ట్రేడవుతున్నాయి. జూలై 8న కంపెనీ షేర్లు 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.1,608.95కి చేరాయి. కాగా డిసెంబర్ 20న కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ.1,202.10కి చేరాయి. కొన్నాళ్ల తర్వాత, గతేడాది కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు ప్రతికూల రాబడులను అందించాయి. రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ క్యాప్ భారీగా లాభపడింది. డేటా ప్రకారం, సోమవారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.16,48,448.55 కోట్లు. రెండు రోజుల్లో రూ.17,19,490.70 కోట్లకు పెరిగింది. అంటే రెండు రోజుల్లో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.71,042.15 కోట్లు పెరిగింది. అయితే, 52 వారాల గరిష్ట సమయంలో కంపెనీ మార్కెట్ క్యాప్ రికార్డు స్థాయి రూ.21,77,205.13 కోట్లకు చేరుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.4,57,714.43 కోట్లుగా ఉంది.

## పవిత్ర పరమ దినం

## ముక్కోటి ఏకాదశి

ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే 'మార్గం' మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారుజామునే భగవద్దర్శనార్థం వేచి ఉంటారు. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారని కూడా చెబుతారు. ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజునే శివుడు హాలాహలం మింగాడు. మహాబారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది.

ఈ రోజున వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ప్రవచనాలు, ప్రసంగాలు ఉంటాయి. ఈ రోజున ముఖ్యమైనవి ఉపవాసం, జాగరణ. అటు తర్వాత జపం, ధ్యానం.

విష్ణుపురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్నా మహావిష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడనీ, తమ కథ విని, వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు కోరారు. అందుజేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. కానీ ఈ రోజు భక్తులు ఆ ఉత్తరద్వారం గుండా వెళ్ళి దర్శనం చేసుకొంటారు. తిరువతిలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు.

పద్మ పురాణం ప్రకారం విష్ణువునుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణువేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా 23 ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణం చెబుతోంది. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చిని జాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం.ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది.

గీతోపదేశం జరిగిన రోజు కనుక 'భగవద్గీత' పుస్తకదానం చేస్తారు.

వైకుంఠ ఏకాదశి పేరు

వైకుంఠ ఏకాదశి అనే పేరులో వైకుంఠ, ఏకాదశి అని రెండు పదాలున్నాయి. వైకుంఠ శబ్దం ఆకారాంత పుంలింగం. ఇది విష్ణువునూ, విష్ణువుండే స్థానాన్ని కూడా సూచిస్తుంది. చాక్షుస మన్వంతరంలో వికుంఠ అనే ఆమె నుండి అవతరించినందున విష్ణువు "వైకుంఠః" (వైకుంఠుడు) అయ్యాడు. అదేకాక జీవులకు నియంత, జీవులకు సాక్షి, భూతముల స్వేచ్ఛావిహారాన్ని అణచేవాడు – అని అర్థాలున్నాయి.

## శివంగిలా...సుశీలా

జైపూర్, జనవరి 9, (న్యూస్ పల్స్) శివంగిలాగా బౌలింగ్ చేసే ఆ బాలిక పేరు సుశీలా మీనా ఈమె టాలెంట్ ను సోషల్ మీడియా వేదికగా దిగ్గజ ఇండియన్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ వెలుగులోకి తెచ్చాడు. దీంతో ఆనాటి నుంచి సుశీలా మీనా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ అయింది. ఈమె గురించి చాలామంది ఆరా తీయడం మొదలుపెట్టారు. అలా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సుశీలా మీనా రాజస్థాన్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించింది. అయినప్పటికీ క్రికెట్ మీద ఆమెకు విపరీతమైన ఇష్టం. అందువల్లే అవకాశం వచ్చిన ప్రతి సందర్భంలో తన టాలెంట్ ను నిరూపించుకుంది. అయితే ఆ అమ్మాయి చేస్తున్న బౌలింగ్ సచిన్ టెండూల్కర్ కు ఆసక్తి కలిగించింది. అందువల్లే ఆమె బౌలింగ్ చేస్తున్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నాడు. అది కాస్త మిలియన్ వ్యూస్ సొంతం చేసుకు. దీంతో ఒక్కసారిగా ఆమె గురించి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఈక్రమంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో పర్యటించారు. ఆ సమయంలో సుశీల తో సరదాగా క్రికెట్ ఆడారు. సుశీల వేసిన ఒక బంతి రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ బ్యాట్ మధ్యలో నుంచి వెళ్లి వికెట్లను పడగొట్టింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో పెను సంచలనంగా మారింది.సుశీలలో ఉన్న ప్రతిను చూసిన రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్( ఆమెకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దీనికి సంబంధించి అయ్యే ఖర్చును మొత్తం రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ భరిస్తోంది. సుశీలలో అద్భుతమైన ప్రతిభ ఉందని.. ఆ ప్రతిభకు సరైన శిక్షణ తోడైతే ఆమె అద్భుతంగా రాణిస్తుందని మాజీ క్రికెటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. " సుశీల వయసు చిన్నదే. అయినప్పటికీ ఆమె బౌలింగ్ వేసే విధానం అద్భుతం. అందువల్లే సచిన్ టెండూల్కర్ మనసును చూరగొన్నది. తన ఏకంగా ఆమె వీడియోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆమె బౌలింగ్ వేసే విధానం ఎంత నచ్చితే సచిన్ ఆ పని చేశారో అర్థం చేసుకోవచ్చు.

# కేసీఆర్ మౌనం ఎన్నాళ్లు...

హైదరాబాద్, జనవరి 9,తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు జనంలోకి ఎప్పుడు వస్తారు? 2023వ సంవత్సరం నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోయిన తర్వాత నుంచి ఆయన తన గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సంవత్సరం గడిచిపోయినా ఇప్పటివరకు ఆయన శాసనసభలోకి అడుగుపెట్టలేదు. శాసనసభ్యుడిగా శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. చిన్న ప్రమాదం కారణంగా కొద్ది మాసాలపాటు విశ్రాంతిలో ఉన్నప్పటికీ ఆయన ఫామ్ హౌస్ నుంచే రాజకీయాలు చేస్తూ ఉన్నారు. కొద్ది రోజులు ఓటమి భారం, ఆ తర్వాత ప్రమాదంలో గాయపడి విశ్రాంతి, ఆ వెనువెంటనే కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కొన్ని మాసాలపాటు జైలుకు వెళ్లడం.. వీటితోటే మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకి సంవత్సర కాలం గడిచిపోయింది.ఆయన ఆరోగ్యం బాగుపడింది. కవిత జైలు నుంచి వచ్చారు. అయినా ఆయన ఇంకా బయటికి రావడంలేదు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో పెద్దలు ఎన్నిసార్లు ఎన్ని విధాలుగా కవ్వించినా ఆయననుండి ఎటువంటి స్పందనా లేదు. 'కెసిఆర్ సభకు వస్తే ఏ విషయం మీదనైనా చర్చకు మేము సిద్ధం, ఎన్నిరోజులైనా శాసనసభ సమావేశాలు నిర్వహించడానికి వెనుకాడం' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సవాల్ చేశారు. అయినా కెసిఆర్ నుంచి ఎటువంటి స్పందనా లేదు. నిన్ననే పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఒక మాట అన్నారు. శాసనసభకు రాని వ్యక్తికి ప్రతిపక్ష నాయకుడి హోదా ఎందుకు? అని. ఇంతకూ కెసిఆర్ ఎప్పుడు బయటికి వస్తారు? ఇప్పుడు దీనిమీదనే చర్చ జరుగుతోంది రాజకీయ వర్గాల్లో. ఆయన బయటికి రాకపోవడం గురించి భారత రాష్ట్ర సమితి కార్యాధ్యక్షుడు, మాజీ మంత్రి కెటి రామారావు పత్రికల వారితో మాట్లాడుతూ 'ఓడిపోతే రెస్ట్ తీసుకుంటానన్న కెసిఆర్ అదే పని చేస్తున్నారు ఇప్పుడు. సరైన సమయంలో ఆయన బయటకు వస్తార'ని చెప్పారు. ఆ సరైన సమయం ఎప్పుడు వస్తుందా అని భారత రాష్ట్ర సమితి రెండవ శ్రేణి నాయకులు, కార్యకర్తలు, కెసిఆర్ అభిమానులకంటే ఎక్కువగా ప్రత్యర్థి రాజకీయ వర్గాలే ఎదురు చూస్తున్నట్లుగా ఉంది.ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగే పార్టీ సభల గురించి కెటి రామారావు ఇటీవల ప్రస్తావించారు. ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభను వరంగల్‌లో ఘనంగా నిర్వహించనున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో కెసిఆర్ పునరాగమనం గురించిన ఊహాగానాలు పెద్ద ఎత్తున చెలరేగుతున్నాయి. కెసిఆర్ బయటకు రావడమా, రాకపోవడమా, వస్తే ఎప్పుడు రావడం, ఏ విధంగా రావడం, ఆయన రాజకీయ వ్యూహాలు ఏమిటి అనేది పూర్తిగా ఆ పార్టీకి సంబంధించిన వ్యవహారమే అయినా దాని మీద చర్చ జరగడాన్ని ఎవరూ ఆపలేరు కదా. 1970లలో సిద్దిపేటలో యువజన కాంగ్రెస్ నాయకుడిగా జీవితం ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోకి దూకి 2014 లో రాష్ట్రాన్ని సాధించుకునే వరకు ఆయన రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించడం కూడా కెసిఆర్ సంవత్సర కాలంగా రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉన్నారని చర్చించుకునేందుకు ఆస్కారం కల్పించింది. ఇంతకూ కెసిఆర్ సంవత్సరకాలంగా బయటకు రాకపోవడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రిగా ఉంటే తప్ప శాసనసభకు వెళ్లరా? సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కెసిఆర్ ఇలా ఎలా ఆలోచిస్తారు?.ప్రజా తీర్పును మన్నించి ప్రతిపక్షంలోకి వచ్చినవాళ్లు మళ్లీ ఐదు సంవత్సరాలు కష్టపడి ప్రజల మన్నన పొంది తిరిగి అధికారంలోకి రావడానికి పని చేస్తారు. ఇలా అధికారం కోల్పోయిన సీనియర్ రాజకీయ నాయకులు అనేక మంది ప్రతిపక్షంలో ఉండి పని చేయడం, నిర్మాణాత్మక సలహాలు ఇవ్వడం, ప్రభుత్వం సరిగ్గా నడుస్తున్నదీ లేనిదీ గమనించడం, తప్పులు జరిగితే నిలదీయడం, పోరాటాలు చెయ్య డం అనేది అనేక సందర్భాల్లో జరుగుతూ వచ్చేదే. వయసులో తనకంటే చిన్నవాడు ముఖ్యమంత్రి అయ్యారనో, తనకు గిట్టనివాడు ముఖ్యమంత్రి అయ్యారనో శాసనసభ ముఖం చూడని నాయకులు చాలా తక్కువ మంది ఉంటారు. 1980 ద శకంలో ఈశాన్య రాష్ట్రమైన అసోంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారు. ఆల్ అ స్సాం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు)కు నాయకత్వం వహించిన యువకుడు ప్రఫుల్ల కుమార్ మహంత ఆ వెంటనే జరిగిన ఎన్నికల్లో గెలిచి అస్సామ్ గణపరిషత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయినప్పుడు, అంతకుముందు ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హితేశ్వర సైకియా ప్రతిపక్షంలో కూర్చున్నారు. తర్వాత మళ్ళీ ప్రఫుల్లని ఓడించి ఆయన ముఖ్యమంత్రి అయ్యారు మరోసారి. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యేనాటికి ప్రఫుల్ల కుమార్ మహంతకు రాజకీయాలతో అసలు సంబంధమే లేదు. విశ్వవిద్యాల యం నుంచి నేరుగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాడు. హితేశ్వర్ సైకియా కంటే వయసులో కూడా ప్రఫుల్ల చాలా చిన్నవాడు. మరి ఆనాడు హితేశ్వర్ సైకియా తనకంటే ఇంత చిన్నవాడు తనను ఓడించి ముఖ్యమంత్రి అయ్యారని చెప్పి శాసనసభకు పోకుండా ఉన్నాడా? ఇలాంటి ఉదాహరణలు మనకు అనేకం కనిపిస్తాయి. ఇవేవీ చంద్రశేఖరరావు గారిని శాసనసభకు తీసుకువచ్చేందుకు ఉపయోగపడలేదు.ప్రస్తుత శాసనసభలో తన స్థాయి నాయకులెవరూ లేరు కాబట్టి రాకూడదు అనుకుంటున్నారేమో తెలియదు. ఆయన అలా అనుకుంటూ ఉంటే మాత్రం పొరపాటు చేస్తున్నారు. భారత రాష్ట్ర సమితిగా రూపాంతరం చెందిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఇతర నాయకులు ఎంతమంది ఉన్నా ప్రత్యక్ష రాజకీయాల్లో ఆయన లేకుండా పోవడంవల్ల జరిగే నష్టాన్ని నివారించలేరు. భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి వస్తుందా రాదా అనే విషయం పక్కనపెడితే చంద్రశేఖరరావు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండటంవల్ల అసలుకే మోసం వస్తుందేమో!ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగుతుందని చెప్తున్న పార్టీ ఆవిర్భావ సభలో కెసిఆర్ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించబోతున్నారనే విషయం మీద చర్చ జరుగుతున్నది. ఈ సంవత్సర కాలం ఆయన బయటకు రాకుండా ఫామ్ హౌస్‌లో 2023 ఎన్నికల ఓటమికి సంబంధించిన సమీక్షలు జరిపి దిద్దుబాటు చర్యలకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి వాటిని ఏప్రిల్ నుంచి అమలు చేయడానికి బయటకు వస్తారా? భారత రాష్ట్ర సమితిలో నెలకొన్న ప్రస్తుత పరిణామాలు అలాంటి అభిప్రాయం అయితే కలిగించడం లేదు.ఈ సంవత్సర కాలం పార్టీ కార్యాధ్యక్షుడిగా రాజకీయ వ్యవహారాలన్నీ చక్కబెడుతున్న కెటి రామారావు ఫార్ములా ఈ- కార్ రేసుల వ్యవహారంలో ఎసిబి, ఇడి విచారణని ఎదుర్కోబోతున్న సమయంలోనే ఆయన సోదరి కవిత బిసి కార్డు చేత పట్టుకుని బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో కొద్ది మాసాలపాటు జుడీషియల్ రిమాండులో తీహారు జైల్లో ఉండి వచ్చిన కవిత నిన్నమొన్నటిదాకా చాలా మౌనంగా ఉన్నారు. ఉద్యమకాలంలో ఆమె ప్రారంభించిన తెలంగాణ జాగృతి కార్యకలాపాలు దాదాపుగా మూతపడ్డాయి. కవిత ఇక రాజకీయాలనుంచి విరమించుకుంటారు అనే ఒక అభిప్రాయం అందరిలో కలుగుతున్న తరుణంలో ఆమె ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిగ్నేటెడ్ కమిషన్‌కు ఒక మెమొరాండం ఇవ్వడం ద్వారా మళ్లీ తెర మీదికి వచ్చారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల విషయం నిర్ధారించడం కోసం రాష్ట్రప్రభుత్వం డెజిగ్నేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.కవిత బయటకు వచ్చిననాటికి ఇంకా కెటిఆర్ మీద ఎసిబి కేసు పెట్టలేదు. మంత్రివర్గ నిర్ణయం లేకుండా ఒక విదేశీ సంస్థకు కోట్లాది రూపాయలు చెల్లించారన్న విషయంలో కేసు పెట్టబోతున్నారనే వార్త మాత్రం బయటకు వచ్చింది. ప్రస్తుతం ఈ కేసును కొట్టివేయాలని చెప్పి కెటి రామారావు కోర్టుకు వెళ్లడం, కోర్టు ఇప్పుడే ఆయనను అరెస్ట్ చేయవద్దని ఎసిబికి ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఈ కేసులో కెటి రామారావు అరెస్ట్ కాక తప్పదు, జైలుకుపోక తప్పదు కాబట్టి ప్రత్యామ్నాయంగా కెసిఆరే కవితను బయటికి తీసుకొచ్చారు అని కూడా చెప్పుకుంటున్నారుబయటకు వస్తూనే బిసి రిజర్వేషన్ల అంశం తీసుకుని కవిత ముందుకు పోవడానికి ఇంకో కారణం కూడా ఉండొచ్చు. 2014లో రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండీ భారత రాష్ట్ర సమితి రైతులకే ప్రాధాన్యత ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో పదకొండు దశల్లో 70 లక్షల మంది రైతులకు 73 వేల కోట్ల రూపాయలు రైతుబంధు పథకం కింద సాయం అందించినా పరాజయం తప్పకపోవడంతో ఇప్పుడు వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ అంశాన్ని ఎత్తుకోవాలని ఆ పార్టీ ఆలోచిస్తున్నట్టు అర్థం అవుతున్నది. రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్న గ్రామీణ తెలంగాణాలోనే భారత రాష్ట్ర సమితికి గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో ఎక్కువ నష్టం జరిగిన విషయం తెలిసిందే.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో తెలంగాణ జనాభాలో 55 శాతం బిసిలే అన్న లెక్కలు తేలడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల శాతం నిర్ణయించడానికి ప్రభుత్వం డిజిగ్నేటెడ్ కమిషన్‌ను నియమించడం, ఆ కమిటీ కూడా రేపో మాపో తన నివేదిక సమర్పించనుండటం కూడా బిఆర్ఎస్ బిసి అంశాన్ని తీసుకుని ముందుకు పోవాలనుకోవడానికి కారణం కావచ్చు. అధికారంలో ఉన్నంత కాలం బిసిలను బిఆర్ఎస్ పట్టించుకోలేదని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా నాయకత్వం ఒకే కుటుంబం చేతుల్లో ఉన్నదనే విమర్శలు అధికారపక్షం నుండి ఎదుర్కోవాల్సి రావడం కూడా మరో కారణం కావచ్చు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ బిసిల మీద అంత ప్రేమ ఉంటే బిఆర్ఎస్ మూడు ప్రధాన పదవుల్లో (పార్టీ అధ్యక్షుడు, కార్యాధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు) ఒకటి బిసిలకు ఇవ్వొచ్చు కదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లను ఖరారు చేసి వచ్చే నెల ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలకు పోవచ్చునన్న వార్త వినిపిస్తున్నది. మరి కవిత ప్రస్తుతం ఎత్తుకున్న బిసి జెండా బిఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్ఫలితాలను ఇస్తుందో లేదో చూడాలి.

## కేసుల నుంచి బయిట పడేదెలా..

హైదరాబాద్, జనవరి 9, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వరసగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఆయన పదేళ్ల కాలంలో ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని అందరికీ తెలిసిందే. పేరుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అయినా ఎక్కువగా నిర్ణయాలు కేటీఆర్ తీసుకునే వారు అని అందరూ ఒప్పుకునే విషయమే. కేసీఆర్ ప్రగతి భవన్ బయటకు రారు. సచివాలయానికి కూడా ఆయన రాక అరుదుగా ఉండేది. అందుకే కేటీఆర్ పైనే ఎక్కువ మంది ఆధారపడే వారు. ఆయన చెప్పినట్లుగానే అధికారులు సయితం నిర్ణయం తీసుకునేవారు. ఇది అందరికీ తెలిసిందే. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సయితం కేటీఆర్ ఆదేశాల ప్రకారం నడుచుకునే వారు. ఆయన తీసుకునే నిర్ణయమే ఫైనల్ అయ్యేది. ఒకరకంగా చెప్పాలంటే కేటీఆర్ షాడో సీఎంగా చెలాయించారన్నది అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. ఫార్ములా ఈ రేసు కేసులో కూడా క్విడ్ ప్రోకో జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఏసీబీ ఈ మేరకు కేసు నమోదు చేసింది. రేపు విచారణకు వెళ్లాల్సి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా ఈఎఫ్ఓకు నిధులు బదలాయింపు.. అగ్రిమెంట్‌కు ముందే నిధులు చెల్లింపు వల్ల ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఏసీబీ ఆరోపిస్తుంది. అదే సమయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు అక్రమాణలపై అవినీతి జరిగిందని బీసీ నేత యుగంధర్ గౌడ్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఓఆర్ ఆర్ టెండర్లలో 7,380 కోట్ల మేరకు అవినీతి జరిగిందంటూ అందిన ఫిర్యాదు కూడా కేటీఆర్ మెడకు చుట్టుకునే అవకాశాలు లేకపోలేదు. అయితే ఇప్పటివరకూ ఏసీబీకి ఫిర్యాదు మాత్రమే అందింది. కేసు ఇంకా నమోదు చేయలేదు. ఇంత పెద్దమొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఫిర్యాదు అందడంతో ఖచ్చితంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో కేటీఆర్ పై వరస కేసులు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే సమయంలో దీంతో పాటు మరికొందరు కూడా కేటీఆర్ పై ఫిర్యాదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓఆర్ఆర్ లో జరిగిన అవినీతిపై ఈడీకి కూడా ఫిర్యాదు చేశారు.

## ఢిల్లీకి చేరిన తెలంగాణ వ్యవహారాలు సుప్రీం కోర్టుకు ఇరు పక్షాలు

హైదరాబాద్, జనవరి 9,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఫార్ములా ఈ- రేసు వ్యవహారంలో ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ కెటిఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు కెటిఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ వ్యూహాలను పదును పెట్టాయి. ఫార్ములా ఈ- రేసు వ్యవహారంలో ఎసిబి నమోదు చేసిన కేసు వ్యవహారం బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ సర్కార్‌గా ఒక పార్టీ నేతలు ఆరోపణలు చేస్తే మరో పార్టీ నేతలు ప్రత్యారోపణలు చేస్తున్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో కెటిఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లానున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం వెంటనే సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఈ కేసులో ముందుగానే కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పుపై కెటిఆర్ ఒకవేళ పిటిషన్ వేస్తే తమ వాదనలూ వినాలని ప్రభుత్వం అందులో కోరింది. అలాగే హైకోర్టు క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన నేపథ్యంలో నందినగర్‌లోని కెటిఆర్ నివాసం వేదికగా గులాబీ నేతలు భవిష్యత్ వ్యూహరచనలో పడ్డారు. లీగల్ టీంతో కెటిఆర్ సంప్రదింపులు జరిపారు.ఈ కేసులో తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పు అనంతరం తనను కలిసిన నేతలతో సమావేశమైన ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. ఫార్ములా ? ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను తాను పలుమార్లు స్పష్టంగా చెప్పానని, తప్పిదాలు ప్రశ్నిస్తున్నందుకే ప్రభుత్వం కక్ష గట్టి అక్రమ కేసు పెట్టిందని కెటిఆర్ నేతలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దృష్టి మరల్చే ప్రయత్నంలో భాగంగా అక్రమ కేసులు పెడుతోందని, జరగబోయే అన్నింటికీ సిద్ధంగానే ఉన్నానని కెటిఆర్ నేతలతో అన్నట్లు సమాచారం. ప్రజల పక్షాన పోరాడాలని, కాంగ్రెస్ గ్యారంటీలు, హామీల అమలు పైనే దృష్టి సారించాలని బిఆర్ఎస్ నాయకత్వానికి చెప్పినట్లు తెలిసింది. ఫార్ములా ఈ రేసు కేసు వ్యవహారంలో ప్రభుత్వం ముందస్తుగా సుప్రీం కోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో కెటిఆర్ ముందస్తు బెయిల్ కోసమైనా, లేకపోతే హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళితే, ప్రభుత్వం తరఫున వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు జారీ చేయనుందిఫార్ములా- ఈ కార్ రేస్ కేసులో కెటిఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బిఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును సుప్రీంకోర్టులో దాఖలు చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కెటిఆర్ తరఫు న్యాయవాదులు తెలిపారు.ఫార్ములా ఈ- రేసు కేసు వ్యవహారంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను కూడా ఎత్తివేసిన నేపథ్యంలో ఏక్షణమైనా కెటిఆర్ అరెస్ట్ ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ఎసిబి కెటిఆర్‌కు రెండు సార్లు నోటీసులు ఇచ్చింది. ఈనెల 6న రావాలని కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు ఇవ్వగా.. విచారణ కోసం ఎసిబి కార్యాలయానికి వెళ్లారు. అయితే న్యాయవాదితో విచారణకు రావడంతో పోలీసులు లోపలికి అనుమతించలేదు. న్యాయవాది ఉంటేనే విచారణకు వస్తానని కెటిఆర్ పట్టుబట్టిన విషయం తెలిసిందే. చివరకు ఎసిబికి కెటిఆర్ లిఖితపూర్వకంగా లేఖ రాసి, విచారణకు హాజరుకాకుండాను వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో కెసిఆర్‌కు ఎసిబి మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈనెల 9న విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో ఎసిబి పేర్కొంది.ప్రస్తుతం క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఇడి, ఎసిబి నోటీసులపై కెటిఆర్ స్పందన ఎలా ఉండబోతుంది.. విచారణకు హాజరు అవుతారా.. లేదా..? అనే ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ కెటిఆర్ అరెస్టు అయితే తర్వాత కేసును న్యాయపరంగా ఎదుర్కోవడంతో పాటు పార్టీ వ్యవహారాలు ఎవరు చూసుకుంటారనే చర్చ పార్టీ వర్గాలో జరుగుతున్నట్లు సమాచారం. కెటిఆర్ అరెస్టు అయితే ఎన్ని రోజులు జైలులో ఉండాల్సి వస్తుంది?? ఈ కేసులో త్వరగా బెయిల్ లభిస్తుందా..లేదా..? తదితర అంశాలను బేరీజు వేసుకుని ముందుగానే బిఆర్ఎస్ పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం




# సినిమా





## ప్రభాస్ ఫౌజీ హీరోయిన్ డిమాండ్



మొన్నటిదాకా అసలెవరో తెలియని ఇమాన్వి ఇస్మాయిల్ ప్రభాస్ సరసన హీరోయిన్ గా ఎంపిక కాగానే ఒక్కసారిగా ఇతర బాషల నిర్మాతల దృష్టిలో పడిపోయింది. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ప్రీ ఇండిపెండెన్స్ పీరియాడిక్ డ్రామా ఫౌజీ (ప్రచారంలో ఉన్న టైటిల్) లో డార్లింగ్ జోడిగా ఈ అమ్మడుకి డెబ్యూనే ఇంత పెద్ద బ్రేక్ దక్కడం పట్ల ఆల్రెడీ ఫిలిం నగర్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా తన మీద బాలీవుడ్ మేకర్స్ కన్ను పడింది. నిజమో కాదో కానీ ఫౌజీ అయ్యే దాకా వేరే సినిమాలు ఒప్పుకోకూడదని మైత్రి సంస్థ అగ్రిమెంట్ చేసుకుందని గతంలో వార్తలు వచ్చాయి.కానీ ఇప్పుడు టి సిరీస్ అధినేతలు సంస్థ ఇమాన్వి కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారట. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు డైరెక్షన్ లో ఒక భారీ రొమాంటిక్ మూవీని ప్లాన్ చేశారు నిర్మాత భూషణ్ కుమార్. ఫౌజికి సైతం ఈయన నిర్మాణ భాగస్వామిగా ఉన్నారు. సందీప్ వంగా – ప్రభాస్ స్పిరిట్ కి మెయిన్ ప్రొడ్యూసర్ కూడా. ఆదిపురుష్ కి ఎంత బడ్జెట్ పెట్టారో చూశాం. ఈ బాండింగ్ ని వాడుకుని ఇమాన్వి రెండో సినిమాని తమకు లాక్ చేయించేలా మాట్లాడుతున్నట్టు ముంబై రిపోర్ట్. ఈ ఏడాదిలోనే షూటింగ్ మొదలుపెట్టాలని ప్లాన్ చేసుకున్న అనురాగ్ బసు సినిమాకు హీరోయిన్ ఎంపికే పెద్ద టాస్క్ అయ్యిందని సమాచారం. ఏదో సామెత చెప్పినట్టు ఇమాన్వి నక్క తోక తొక్కింది. లేకపోతే ఎలా కనిపిస్తుందో, ఎలా నటిస్తుందో తెలియకుండానే ఇంత డిమాండ్ రావడమంటే మాములు విషయం కాదు. సోషల్ మీడియాలో తన రీల్స్, డాన్స్ చూసినవాళ్లకు పెర్ఫార్మన్స్ గురించి డౌట్లు లేవు కానీ ఫౌజీ లాంటి ప్యాన్ ఇండియా మూవీలో ఎలా కనిపిస్తుందనేది ఆసక్తికరం.

## కార్చిచ్చులో హాలీవుడ్ నటుల ఇళ్లు



అమెరికాలోని లాస్ ఏంజెల్స్ లో భీకర కార్చిచ్చు రాజేసుకుంది. కొన్ని గంటల్లోనే మంటలు సూదూర ప్రాంతాలకు వ్యాపించాయి. కొన్ని వేల హెక్టార్ల అడవులు దగ్ధం అయ్యాయి. పరిసర ప్రాంతాల్లోని 13 వేల నివాసాలు, దాదాపు 30 వేల మందిని ఇతర ప్రాంతాలకు తరలించారు. ఇందులో ప్రముఖ హాలీవుడ్ నటులు కూడా ఉన్నారు. ఈ కార్చిచ్చు కారణంగా హాలీవుడ్ స్టార్ యాక్టర్స్.. జెన్నిఫర్ అనిస్టన్, బ్రాడ్లీ కూపర్, టామ్ హాంక్స్, రీస్ విథర్స్పూన్, ఆడమ్ సాండ్లర్, మైఖేల్ కీటన్ వేరే ప్రాంతాలకు తరలి వెళ్లారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మూడు వేల ఎకరాల వరకు మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి ముందు మంగళ వారం సాయంత్రం లాస్ ఏంజెల్స్ లో చిన్న కార్చిచ్చు ఏర్పడింది. గాలి తీక్షణంగా వీయడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ మంటల్ని ఆపడానికి అగ్నిమాపక సిబ్బంది తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు శాంటి మోనికా, మాలిబు సిటీల మధ్య ఉన్న పసిఫిక్ పాలిసేడ్స్ లో సుమారు 12 స్క్వేర్ కిలోమీటర్ల మేర అడవి కాలిపోయింది. లాస్ ఏంజెల్స్ లోని 46 వేల ఇండ్లకు విద్యుత్తు సరఫరాకు ఆటంకం ఏర్పడింది. ఆల్టడేనాలో 200 ఎకరాల్లో అడవి దగ్ధం అయ్యింది.

## పుష్పపై కామెంట్స్.. రాజేంద్ర ప్రసాద్ వివరణ



సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ పెద్దగా వివాదాల జోలికి వెళ్లే వ్యక్తి కాదు. కానీ కొన్ని రోజుల కిందట తాను ప్రధాన పాత్ర పోషించిన వెబ్ సిరీస్ 'హరికథ: సంభవామి యుగే యుగే' ప్రి రిలీజ్ ఈవెంట్లో మాట్లాడుతూ.. "వాడెవడో ఎర్రచందనం దొంగ హీరో" అంటూ పుష్ప సినిమాను ఉద్దేశించి ఆయన చేసిన కామెంట్ వివాదాస్పదమైంది.నిజానికి మారిన ట్రెండ్ గురించి వివరిస్తూ తాను నెగెటివ్ షేడ్స్ చేసిన సినిమాల గురించి కూడా ప్రస్తావిస్తూ రాజేంద్ర ప్రసాద్ ఈ కామెంట్ చేశాడు. కానీ ఆయన అల్లు అర్జున్‌ను టార్గెట్ చేశాడంటూ కొందరు దీన్ని వివాదంగా మార్చారు. ఈ నేపథ్యంలో రాజేంద్ర ప్రసాద్ వివరణ ఇచ్చుకున్నారు. తాను లీడ్ రోల్ చేసిన కొత్త చిత్రం 'షష్ఠిపూర్తి'కి సంబంధించిన ఈవెంట్లో ఈ విషయంపై ఆయన మాట్లాడారు. తన వ్యాఖ్యలను వక్రీకరించి వివాదంగా మార్చారని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. తాను హీరోగా నటించిన అప్పుల అప్పారావు, పేకాట పాపారావు, ఏప్రిల్ 1 విడుదల లాంటి సినిమాలను కూడా ప్రస్తావించి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు హీరోలుగా మారడం గురించి తాను చెప్పానని.. అంతే తప్ప ఎవరినీ టార్గెట్ చేయలేదని రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు. తాను ఇటీవల అల్లు అర్జున్‌ను కలిశానని.. ఆ సందర్భంగా సోషల్ మీడియాలో నెగెటివ్‌గా ఆర్టికల్స్ రాస్తున్న, పోస్టులు పెడుతున్న వారి గురించి మాట్లాడుకుని నవ్వుకున్నామని ఆయన చెప్పారు. ఈ సంగతిలా ఉంచితే తనకింకా పద్మ పురస్కారం రాకపోవడం గురించి ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడారు. తనకు పద్మశ్రీ అవార్డు ఎందుకు రాలేదో తనకు తెలియదని.. కానీ ఈ విషయమై ఒకసారి రామోజీ రావు అన్న మాటలు తనకు స్ఫూర్తినిచ్చాయని ఆయన చెప్పాను.

## విశాల్ ఆరోగ్యంపై కుష్బు స్పందన



కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ తాజా చిత్రం 'మదగజరాజ'. సుమారు 11 ఏళ్ల తరువాత ఈ చిత్రం విడుదల కాబోతోంది. ఇటీవల ఈచిత్ర ప్రమోషన్ కార్యక్రమానికి విశాల్ హాజరయ్యారు. ఆ కారక్రమంలో ఆయన చాలా అనారోగ్యంగా కనిపించారు. మాట్లాడుతున్నప్పుడు చేతులు వణికాయి. ఇవి చూసిన అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు. విశాల్ త్వరగా కోలుకోవాలంటూ సోషల్‌మీడియాలో ప్రకటనలు చేశారు. అవి బాగా వైరల్ అయ్యి, విశాల్ ఆరోగ్యంపై అనేక కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీనియర్ నటి కుష్బు, విశాల్ ఆరోగ్యంపై స్పందించారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె విశాల్ ఆరోగ్యం గురించి మాట్లాడారు. 'విశాల్‌కు ఢిల్లీలో ఉన్నప్పుడే ఫీవర్ వచ్చింది. ఆ విషయం ఎవరికీ తెలియదు. కానీ, 'మదగజరాజ' సినిమా 11 ఏళ్ల తర్వాత రిలీజ్ అవుతుందని అనారోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా ఈవెంట్‌కు వచ్చారు. ఆ రోజు విశాల్ డెంగ్యూ ఫీవర్‌తో బాధ పడుతున్నారు. జ్వరంతో ఎందుకు వచ్చారని అడిగాను. '11 ఏళ్ల తర్వాత ఇది ప్రేక్షకుల ముందుకు వస్తోంది. దీనికి కచ్చితంగా రావాలనుకున్నాను' అని చెప్పారు. 103 డిగ్రీల జ్వరం కారణంగా వణికిపోయారు. ఆ ఈవెంట్ పూర్తికాగానే మేం విశాల్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లాం. ఇప్పుడు కోలుకుంటున్నారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదు. కొంతమంది యూట్యూబర్స్ వ్యూస్ కోసం విశాల్ ఆరోగ్యంపై తప్పుడు వార్తలు రాస్తున్నారు. సెలబ్రిటీల విషయంలో నిజానిజాలు తెలుసుకోకుండా తేలికగా వదంతులు రాసేస్తున్నారు' అని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

## ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటివరకూ చేయలేదు



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈనెల 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "– ఇప్పటివరకూ చాలా సినిమాలు చేశాను. 'సంక్రాంతికి వస్తున్నాం' నాకు చాలా స్పెషల్. గోదారి గట్టు పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే ప్రతి ఒక్కరూ నాతో ఫోటో తీసుకుంటున్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. ఆ సాంగ్ ఒక వైల్డ్ ఫైర్‌లా పాకింది. –తెలుగులో నాకు ఇప్పటివరకూ సరైన డ్యూయెట్ సాంగ్ పడలేదు. ఆ లోటు గోదారి గట్టు పాటతో తీరింది. వెంకటేష్ లాంటి బిగ్ హీరోతో ఇంత అద్భుతమైన సాంగ్ చేయడం అది ఇంత వైరల్ హిట్ కావడం ఆనందంగా వుంది. అలాగే సినిమాలో పాటలన్నీ చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం సినిమా పాసైపోయినట్లే. ట్రైలర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా. సినిమాలో నేను చేసిన భాగ్యం.. మామూలు క్యారెక్టర్ కాదు. కత్తిమీద సాములాంటి క్యారెక్టర్. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ఇంతకుముందు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. ఆడియన్స్ చూస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. –హీరో వెంకటేష్‌లో ఎమోషన్స్ అన్నీ సహజంగా వుంటాయి. ఆయన టైమింగ్ అద్భుతం. ఆయనతో కలసి నటించడం మామూలు విషయం కాదు. అయితే ఆయన చాలా ప్రోత్సహించేవారు.

## హాలీవుడ్ రేంజ్‌లో



యువ దర్శకుడు ప్రశాంత్ వర్మ అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల పర్యవేక్షణలో ఓ పెద్ద భవనాన్ని తన ఆఫీస్‌గా తీర్చిదిద్దుతున్నారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో పాటు, సినిమాకి సంబంధించి ఏ టూ జెడ్ ప్రతి విషయం అక్కడ నుంచి ఆపరేట్ అయ్యే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీతో రూపొందిస్తున్నారు. స్టోరీ డిస్కషన్ దగ్గర నుంచి సెట్స్‌కి వెళ్లే వరకూ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పనులన్నీ అదే ఆఫీస్‌లో పూర్తయ్యే విధంగా దీన్ని నిర్మిస్తున్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, చెన్నై, ముంబై తిరగకుండా తన ఐడియాలజీ, విజన్‌కి తగ్గట్లు అన్ని సౌకర్యాలు ఒకే చోట ఉండే విధంగా రెడీ చేస్తున్నారు. రైటర్స్ టీమ్, విఎఫ్ ఎక్స్ టీమ్, పీవీసీయూ ఉద్యోగులు ఇలా అందర్నీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి తన ఆఫీసు నుంచే పని చేయించేలా వాళ్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ ఆఫీస్ వుంటుందని సమాచారం. ఈ రేంజ్‌లో ఇంత వరకూ టాలీవుడ్‌లో ఏ దర్శకులకు ఆఫీసు లేదు. టాలీవుడ్‌లో ఖరీదైన సినిమా ఆఫీస్ అంటే, పూరి జగన్నాథ్ కట్టించుకున్న 'కేవ్' గుర్తొస్తుంది. ఇప్పుడా కేవ్‌ని మించి ప్రశాంత్ వర్మ సినిమా ఆఫీస్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.



# క్రీడలు



## అశ్విన్ రిటైర్మెంట్ పై బ్రాడ్ హాడిన్ సంచలన కామెంట్స్



బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ టీమిండియాను రెండు రకాలుగా బాధించింది. ఈ సిరీస్ ను కోల్పోయిన భారత్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ కు దూరమైంది. ఇక ఈ సిరీస్ మధ్యలోనే టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. భారత్ ఓటమికి పేలవ ప్రదర్శన కారణంగా చెప్పుకోవచ్చు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్, కోహ్లీ తీవ్రంగా నిరాశపరిచారు. బౌలింగ్ లో బుమ్రా ఒక్కడే ఆస్ట్రేలియాపై పోరాడాడు. సిరాజ్ రాణించినప్పటికీ కీలక సమయంలో చేతులెత్తేయడం భారత్ ను దెబ్బ తీసింది. ఇది పక్కనపెడితే సిరీస్ మధ్యలో అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చాడు. అశ్విన్ నిర్ణయంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా అశ్విన్ తండ్రి రవిచంద్రన్ జట్టు మేనేజ్మెంట్ పై విరుచుకుపడ్డాడు. తన కొడుకుని బెంచ్ పై కుర్చోపెట్టడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. ఇక తాజాగా అశ్విన్ రిటైర్మెంట్ పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ బ్రాడ్ హాడిన్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సంచలనంగా మారాయి. అశ్విన్ రిటైర్మెంట్ సాధారణమైంది కాదని బ్రాడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్‌పై బ్రాడ్ హాడిన్ విల్లో టాక్ పోడ్‌కాస్ట్‌లో పలు విషయాలను పంచుకున్నాడు. అశ్విన్ సిరీస్ మధ్యలో రిటైర్ కావడం తమాషాగా అనిపించిందని చెప్పాడు. మూడో టెస్టుకి అశ్విన్ సెలెక్ట్ కానందుకు బాధగా ఉందని చెప్పాడు. అశ్విన్ ని ఎప్పుడూ నంబర్ వన్ స్పిన్నర్‌గా చూస్తానని పేర్కొన్నాడు. టెస్టుల్లో అతని రికార్డు అద్భుతంగా ఉందని తెలిపాడు. అయితే మూడో టెస్టులో అశ్విన్ బెంచ్ మీద కూర్చోవడం సాధారణ విషయం కాదన్నాడు. ప్రతిభ ఉన్న సీనియర్ ఆటగాడిని బెంచ్ మీద ఉంచడంతోనే అశ్విన్ తీవ్రంగా నిరాశ చెందాడని బ్రాడ్ చెప్పాడు.అశ్విన్ రిటైర్మెంట్ గురించి అభిమానులకు తెలియని ఎన్నో రహస్యాలు ఉన్నట్లు బ్రాడ్ చెప్పాడు. బ్రాడ్ హాడిన్ చేసిన ఈ కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. బ్రాడ్ వీడియోకి సోషల్ మీడియాలో అశ్విన్ ఫ్యాన్స్ స్పందిస్తున్నారు. తన రిటైర్మెంట్ వెనుక ఏదో కుట్ర ఉందని కామెంట్స్ పెడుతున్నారు. ఏదేమైనా ముగిసిన అధ్యాయాన్ని బ్రాడ్ మళ్ళీ తెరపైకి తీసుకురావడంతో టాపిక్ కాస్త హాట్ హాట్ గా నడుస్తుంది. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీకి ఎంపికైన రవిచంద్రన్ అశ్విన్ అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో ఆడాడు. పెర్త్ టెస్ట్ తర్వాత వాషింగ్టన్ సుందర్ స్థానంలో అడిలైడ్ టెస్ట్‌లో ఆడాడు. అయితే మూడో టెస్టులో అశ్విన్ స్థానంలో రవీంద్ర జడేజాకు అవకాశం కల్పించారు. ఇది అశ్విన్ ని తీవ్రంగా బాధించింది. దీంతో అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.


## ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం పాకిస్థాన్ నుంచి లాగేసుకుంటారా?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చే నెలలో పాకిస్తాన్‌లో నిర్వహించనున్నారు. అక్కడ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి ప్రారంభమవుతుంది. చాలా ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌లో ఐసీసీ టోర్నీ నిర్వహిస్తున్నప్పటికీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కష్టాలు మాత్రం తగ్గే సూచనలు కనిపించడం లేదు. తాజాగా ఈ టోర్నీ హోస్టింగ్‌ను తీసేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే ఈ టోర్నీలో మ్యాచ్‌లు జరగాల్సిన మూడు స్టేడియాలు ఇంకా సిద్ధంగా కాలేదని సమాచారం. ఈ స్టేడియాలన్నింటిలో గత ఏడాది చివరికల్లా పనులు పూర్తి కావాల్సి ఉండగా ఇంతవరకు జరగలేదు. స్టేడియాలను సిద్ధం చేయడానికి పాకిస్తాన్ గడువును కోల్పోయింది. అయితే ఇప్పుడు మొత్తం టోర్నమెంట్ వేరే దేశానికి మారవచ్చని వార్తలు కూడా వచ్చాయి. ఇప్పుడు ఈ మొత్తం వ్యవహారంపై పీసీబీ ప్రకటన విడుదల చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయని, లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియం, కరాచీలోని నేషనల్ బ్యాంక్ స్టేడియంలో నిర్మాణ పనులు గడువులోగా లేదా ఆ సమయంలో పూర్తవుతాయని పిసిబిని ఉటంకిస్తూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పేర్కొంది. బుధవారం తెల్లవారుజామున ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు జరిగే పాకిస్థాన్‌లోని ప్రదేశాలకు సంబంధించిన వీడియోలు చాలా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇందులో లాహోర్, కరాచీ, రావల్పిండి పేర్లు ఉన్నాయి. ఒక స్టేడియంలో ప్లాస్టర్ పనులు కూడా పూర్తి కాలేదని ఓ నివేదిక పేర్కొంది.

## ఆఫ్ఘనిస్థాన్ మెంటార్‌గా పాకిస్థాన్ మాజీ క్రికెటర్ యూనిస్ ఖాన్

ఛాంపియన్స్ ట్రోఫీకి సమయం ఆసన్నమైంది. పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19 నుండి ఈ టోర్నీ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో పాల్గొనే అఫ్గానిస్థాన్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఎందుకంటే ఆఫ్ఘన్ తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొననుంది. అంతేకాదు అఫ్గానిస్థాన్ పాల్గొన్న ఐసీసీ టోర్నీలన్నింటిలోనూ సత్తా చాటుతూ వచ్చింది. గత వన్డే ప్రపంచకప్ లో ఇంగ్లండ్, పాకిస్తాన్ మరియు శ్రీలంక లాంటి బలమైన జట్లను ఆఫ్ఘనిస్తాన్ ఓడించింది. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనే బలమైన జట్లలో ఆఫ్ఘనిస్తాన్ ఒకటిగా పరిగణించబడటానికి ఇదే కారణం. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ యూనిస్ ఖాన్‌ను ఆఫ్ఘనిస్థాన్ మెంటార్‌గా నియమించింది. యూనిస్ 2022లో ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్ కోచ్‌గా కూడా వ్యవహరించాడు. అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రతినిధి సయ్యద్ నసీమ్ సాదత్ మాట్లాడుతూ.. 'ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ మెంటార్‌గా పాకిస్థాన్ మాజీ ఆటగాడు యూనిస్ ఖాన్‌ను ఏసీబీ నియమించింది. పాక్‌లో టోర్నీ ప్రారంభానికి ముందే యూనిస్ ఖాన్ జట్టులో చేరనున్నన్నట్లు పేర్కొన్నారు. పాకిస్థాన్ క్రికెట్ దిగ్గజాలలో యూనిస్ ఖాన్ ఒకరు. అతను 118 టెస్టుల్లో 10,099 పరుగులు చేశాడు, అతని అత్యుత్తమ స్కోరు 313 పరుగులు. 2009లో టీ20 ప్రపంచకప్ టైటిల్ గెలిచిన పాకిస్థాన్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. యూనిస్‌కు అపారమైన కోచింగ్ అనుభవం ఉంది. అతను పాక్ క్రికెట్ జట్టుకు బ్యాటింగ్ కోచ్ పాత్రను పోషించాడు, ఇదికాక అతను పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో పెషావర్ జల్మీ మరియు అబుదాబి టి10 లీగ్‌లో బంగ్లా టైగర్స్‌తో కలిసి పనిచేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్తాన్ విజయాలు సాధించడంలో యూనిస్ ఖాన్ సహాయపడతాడని అంతా భావిస్తున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్తాన్ గ్రూప్–బిలో చేర్చబడింది. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలను ఆఫ్ఘనిస్థాన్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 21న దక్షిణాఫ్రికాతో తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 26న ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఆఫ్ఘనిస్థాన్ తన చివరి లీగ్ మ్యాచ్‌ని ఫిబ్రవరి 28న ఆస్ట్రేలియాతో ఆడనుంది.



## అభిషేక్ శర్మపై వేటు.. ఇంగ్లాండ్ సిరీస్ కు కష్టమే!



జనవరి 22 నుండి భారత్ ఇంగ్లండ్ మధ్య 5 టి20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు భారత జట్టును త్వరలో ప్రకటించనున్నారు. అయితే ఈ సిరీస్ పై ఆశలు పెట్టుకున్న ఓ స్టార్ యువ బ్యాటర్ కి నిరాశ తప్పదంటున్నారు మేనేజ్మెంట్ ప్రతినిధులు. ఇంగ్లండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు నుంచి యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మను తప్పించే అవకాశం ఉంది. దీనికి రెండు కారణాలున్నాయి. జింబాబ్వేతో అరంగేట్రం చేసిన టీ20 సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. కానీ ఆ ఫామ్ ని కంటిన్యూ చేయలేకపోయాడు. ఒకవేళ యశస్వి జైస్వాల్ జట్టులోకి వస్తే అభిషేక్‌పై వేటు పడే అవకాశం ఉంది. ఈ రెండు కారణాల వాళ్ళ అభిషేక్ ఇంగ్లాండ్ తో జరిగే సిరీస్ కు దూరం కానున్నాడు. బంగ్లాదేశ్ మరియు దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లలో అభిషేక్ శర్మ సాధారణ ప్రదర్శన చేశాడు. ఒకవైపు సంజూ శాంసన్, తిలక్ వర్మ లాంటి బ్యాట్స్‌మెన్ సెంచరీల మీద సెంచరీలు సాధిస్తున్నారు. కాగా అభిషేక్ పరుగుల కోసం ఇబ్బంది పడ్డాడు. అభిషేక్ బంగ్లాదేశ్‌తో 3 మ్యాచ్‌ల్లో 35 పరుగులు మరియు దక్షిణాఫ్రికాతో 4 మ్యాచ్‌ల్లో 97 పరుగులు చేశాడు. ఈ కారణంగా అభిషేక్ కు ఇంగ్లాండ్ సిరీస్ లో అవకాశం దక్కకపోవచ్చు. టీ20లో భారత్ తరఫున 5వ వేగవంతమైన సెంచరీ చేసిన రికార్డు అభిషేక్‌పై ఉంది. జింబాబ్వేతో జరిగిన రెండో మ్యాచ్‌లో 46 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఇప్పటి వరకు 12 మ్యాచ్‌ల్లో 1 సెంచరీ, 1 అర్ధ సెంచరీతో 256 పరుగులు చేశాడు. సొంతగడ్డపై జరగనున్న ఇంగ్లాండ్ సిరీస్ కు జస్ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని టీమ్ ఇండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. అతడి స్థానంలో కొత్త బౌలర్లకు అవకాశం ఇవ్వనుంది. అంతేకాదు ఈ సిరీస్ ద్వారా మహమ్మద్ షమీ, శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా జట్టులోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ స్టార్ ఆటగాళ్లు టి20 తో పాటు వన్డే టోర్నీ కూడా ఆడనున్నట్లు తెలుస్తుంది.

## కమిన్స్‌కు రెస్ట్.. అతని స్థానంలో బాధ్యతలు చేపట్టిన స్టీవ్ స్మిత్!



బోర్డర్–గవాస్కర్ సిరీస్‌లో భారత్‌ను 3–1తో ఓడించిన ఆస్ట్రేలియా జట్టు ఇప్పుడు శ్రీలంకలో పర్యటించనుంది. శ్రీలంకతో ఆస్ట్రేలియా 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ పర్యటనకు ఆస్ట్రేలియా జట్టుకు స్టీవ్ స్మిత్‌ను కెప్టెన్‌గా నియమించింది. ఈ సిరీస్‌లో పాట్ కమిన్స్‌కు విశ్రాంతినిచ్చారు. శ్రీలంకతో టెస్టు సిరీస్ సందర్భంగా పాట్ కమిన్స్ రెండో బిడ్డకు తండ్రి కానున్నాడు. దీంతో అతడిని ఈ సిరీస్ నుంచి తప్పించాలని నిర్ణయించుకున్నారు. శ్రీలంకతో జరిగే 2 టెస్టు మ్యాచ్‌ల కోసం ఆస్ట్రేలియా జట్టులో మిచెల్ మార్ష్‌కు చోటు దక్కలేదు. భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో మార్ష్ ఆస్ట్రేలియా జట్టులో సభ్యుడు. ఈ సిరీస్‌లో పేలవ ప్రదర్శన కారణంగా జట్టు నుంచి అతన్ని తొలగించినట్లు సమాచారం. ఈ సమయంలో అదే ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ గాయపడ్డాడు. దీంతో ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. శ్రీలంక టూర్‌లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. అతను చాలా కాలంగా టెస్టు క్రికెట్ ఆడటంలేదు. అయితే శ్రీలంక స్పిన్‌కు అనుకూలమైన వికెట్‌పై మాక్స్‌వెల్ పెద్ద ప్రభావం చూపగలడని అంతా భావించారు. శ్రీలంకతో టెస్టు సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టులో పలువురు యువ ఆటగాళ్లకు చోటు కల్పించింది. కూపర్ కొన్నోలీ తొలిసారిగా ఆస్ట్రేలియా టెస్టు జట్టులోకి వచ్చాడు. ఇది కాకుండా టాడ్ మర్ఫీ, మాథ్యూ కుహ్నెమాన్‌లను శ్రీలంక పర్యటన కోసం టెస్ట్ జట్టులో చేర్చారు. స్కాట్ బోలాండ్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్ ఫాస్ట్ బౌలింగ్‌పై దాడి చేయడం కనిపిస్తుంది. ఈ జట్టులో నాథన్ మెక్‌స్వీనీకి కూడా చోటు కల్పించారు. శ్రీలంకతో ఆస్ట్రేలియా టెస్టు జట్టు: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), సీన్ అబాట్, స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, ట్రావిస్ హెడ్ (వైస్ కెప్టెన్), జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, శామ్ కాన్స్టాస్, మాట్ కుహ్నెమన్, మార్నస్ లాబుస్‌చాగ్నే, నాథన్ లియాన్, నాథన్ మెక్‌స్వీనీ, టాడ్ మర్ఫీ, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్.

# సంక్రాంతి పండుగకి ఊరికెళ్తున్నారా..

# జాగ్రత్త పోలీస్ వారి సూచనలు పాటించండి

**సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్,ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి**

**స్వీయ రక్షణకు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది**

**ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలి**

**రామగుండం కమిషనరేట్ పోలీసుశాఖ హెచ్చరిక...**



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 09 :** సంక్రాంతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల,కాలనీ,ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు,వెండి,ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం,మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.

మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.

నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, ఎ ె రి స ె ం ా ల న ం లైవ్/ప్రత్యేక్షంగాచూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.

ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం,పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది సీపీ తెలిపారు..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రజాబలం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విద్య అధికారి కార్యాలయంలో ప్రజాబలం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

# అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి జనవరి 07 (ప్రజాబలం)** అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ క్యాలెండర్ ను ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగిందని, యాదవులకు జనాభా ప్రాతిపదికన రాజకీయ పరంగా నష్టం జరుగుతూ ఉందని, మన ఐక్యతతో ప్రభుత్వాలకు పార్టీలకు మన సత్తా చూపించాల్సిన అవసరం ఉందని తీర్మానం చేశారని, దానికి అనుగుణంగా జిల్లాల వ్యాప్తంగా తెలంగాణలోఅఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మన ఖమ్మం జిల్లాలో కూడా భవిష్యత్తులో అలాంటి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని తెలిపారు వక్తలు మాట్లాడుతూ యాదవులకు, యాదవుల సమస్యలపై గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించాలని, లేనిపక్షంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవులంతా ఏకత్రాటి పై నిలిచి పార్టీలు వర్గాలకతీతంగా, ఉద్యమించాల్సిన అవసరం ఉందని, తక్షణమే ఎన్సీడీసీ పథకాన్ని పునరుద్ధరించాలని ఎన్ఎల్ఎం పథకంలో బ్యాంక్ గ్యారంటీ లేకుండా మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల పెంపకం దారులకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుబాకుల శ్రీనివాస్ చేతుల నాగేశ్వరరావు, బొల్లి కొమరయ్య కనక బండి విజయలక్ష్మి , తొడేటి లింగరాజు మేకల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య, సత్తి వెంకన్న బండార్ ప్రభాకర్, మలుపుల గణేష్ ఫంకు మురళి, రాగం కోటేష్, తుప్పతి రవికుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు

# వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయి

## -పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 9** :వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో సోషల్ మీడియా వారియర్స్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత మహానేత కాక వెంకటస్వామి స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలోని ప్రతిభను వెలికి తీయడంలో పాటు సామాజిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు.



దివంగత కాక వెంకటస్వామి స్మారకంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం ఆయన స్మృతులను గుర్తు చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. క్రీడల్లో టీం స్పిరిట్, అనేది చాలా ముఖ్యమని ఓటమి గెలుపులను సమానంగా స్వీకరించాలని అన్నారు. కాక పేరు మీద టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు రాయబారపు కిరణ్, బియ్యపు రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ సొత్కు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద తిరుమలరెడ్డి, ఎం.డి ఇషాక్, ఎర్రరాజు, గట్ల సారంగపాణి, శివరామకృష్ణ, రంజిత్ శీను, సతీష్, మాయ తిరుపతి యాదవ్, రామసాని సురేందర్, శశిధర్, జావీద్, తుంగ పిండి విజయ్, వీరన్న, చోటు, అన్వేష్, రాజేష్, గణేష్, సూరజ్, అజయ్, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మహిళలు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలి

## -పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగడ్డం వంశీ కృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 9 :** క్రీడల్లో మహిళలు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. రామకృష్ణపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో "అస్మిత కేలో ఇండియా అండర్-13 ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ 2024-25 టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ మన యువ క్రీడాకారిణులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. మన యువతిల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించడం నా ప్రధాన లక్ష్యమన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని క్రీడలకే కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. మన ప్రాంత యువ క్రీడాకారిణులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలిపే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ట్రస్మా స్టేట్ జాయింట్ ట్రెజరర్ విష్ణువర్ధన్ కు ఘన సన్మానం




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 9:ట్రస్మా రాష్ట్ర జాయింట్ ట్రెజరర్ గా ఎన్నికైన రాపోలు విష్ణువర్ధన్ రావును మంచిర్యాల ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రస్మా స్టేట్ అడ్వైజర్, అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా ట్రస్మా రాష్ట్ర స్థాయిలో నెలకొన్న అనేక సమస్యలను చక్కదిద్దడంలో రాపోలు విష్ణువర్ధన్ రావు కీలకపాత్ర పోషించారని కొనియాడారు. జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య మాట్లాడుతూ, రాపోలు విష్ణువర్ధన్ రావుతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రతి విషయంలో కూడా రాపోలుకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ట్రస్మా అనే పేరుతో రిజిస్టర్ అయిన ఏకైక సంఘం మాదే అని, వేరే ఎవరైనా ట్రస్మా పేరును వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సన్మాన గ్రహిత రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ, తనకు పదవులు ముఖ్యమైనవి కావని, విద్యాసంస్థల ఎదుగుదల, కరస్పాండెంట్లకు సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఇంతటి ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జి.యం జి.దేవేందర్




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 9:సింగరేణి నూతన సంవత్సర (2025) క్యాలెండర్ ను గురువారం జీ.యం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి ఏరియా జి.యం జి. దేవేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాలెండర్లను మందమర్రి ఏరియలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు అందజేయనున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థలోని వివిధ గనులలో వినియోగిస్తున్న సాంకేతికత, అత్యాధునిక యంత్రాలు,సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు,ఉద్యోగుల సంక్షేమం మొదలగు చిత్రాలతో ఈ క్యాలెండర్ రూపొందించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్ ఏఐటీయూసీ,మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ, దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, యూనియన్ నాయకులు, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డి.వై పి.ఎం ఎం.డి ఆసిఫ్ పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామిని దర్శించుకున్నఎంపీ గడ్డం వంశీకృష్ణ





ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 9 :చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలం పారుపల్లిలోని శ్రీ కాలభైరవ స్వామివారిని గురువారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ మాట్లాడుతూ కాలభైరవ స్వామి క్షేత్రం మన ప్రాంతానికి ఎంతో ప్రత్యేకమైనదని . ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారన్నారు. ఈ క్షేత్ర అభివృద్ధి కోసం నా వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ ప్రాంత ప్రజల సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా భక్తులు, గ్రామస్తులు ఎంపీకి ఆత్మీయ స్వాగతం పలికి, ఆలయ అభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న చొరవను ప్రశంసించారు.

# క్రీడల్లో మహిళలు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలి –పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగడ్డం వంశీ కృష్ణ





ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 9 : క్రీడల్లో మహిళలు తమ ప్రతిభను ప్రపంచానికి చాటాలను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. రామకృష్ణపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో "అస్మిత కేలో ఇండియా అండర్-13 ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ 2024-25 టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ మన యువ క్రీడాకారిణులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. మన యువతిల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించడం నా ప్రధాన లక్ష్యమన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని క్రీడలకే కేంద్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానన్నారు. మన ప్రాంత యువ క్రీడాకారిణులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలిపే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిజెపి తూప్రాన్ పట్టణ అధ్యక్షులుగా భూమన్నగారి జానకిరామ్ గౌడ్.





తూప్రాన్, జనవరి9 ప్రాజబలం ప్రతినిధి. మెదక్ జిల్ల తూప్రాన్ పట్టణానికి చెందిన భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ను రెండోసారి భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజక వర్గం తూప్రాన్ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ ఆపార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సారంగుల అమర్ నాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. బిజెపి సంఘటన పర్వం పార్టీ అంతర్గత ఎన్నికలలో భాగంగా తూప్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు గా బి.జానకిరామ్ ను నియమించారు. కాగా ఈ సందర్భంగా జానకిరామ్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో రెండో సారి పార్టీ భాద్యతలు అప్పగించినందుకు తగిన విధంగా న్యాయం చేసి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. తనకు పట్టణ అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఎం.పి రఘునందన్ రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక శిక్షణ.

## 44వ జాతీయ రహదారిని దత్తత తీసుకున్న సేఫ్ లైఫ్ ఫౌండేషన్.




తూప్రాన్, జనవరి, 9.ప్రాజబలం ప్రతినిధి.మెదక్ జిల్ల 44వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకై సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారు 44వ జాతీయ రహదారి ని దత్తత తీసుకుని ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు గురువారం ఉదయం శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా అతివేగంగా ప్రయాణించే వాహనాలపై ఆటోమేటిక్ ఛానల్ జనరేట్ అయ్యేవిధంగా ఏ.ఎన్.పి.అర్ కెమేరాలు ఏర్పాటు చేశారు. అలాగే రోడ్ ఇంజనీరింగ్ డిఫెక్ట్ ఉన్న ప్రదేశాలను గుర్తించి దానిని సరి చేయడానికి ప్రణాళికల రూపొందిస్తూ 44వ జాతీయ రహదారిపై ఉన్న పోలీసు సిబ్బందిలో ఫస్ట్ రెస్పాండెంట్స్ అందరికీ గురువారం ప్రథమ చికిత్స మరియు శత గాత్రులను సురక్షితముగా తరలించే శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సేవ్ లైఫ్ ఫౌండేషన్ వారి సహాయం ఎన్ హెచ్ 44 పై ప్రమాద నివారణకు ఎంతో దోహదపడుతుందని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సి. ఐ రంగ కృష్ణ, ఎస్ ఐ శివానందం, మనోహరబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ లతోపాటు సేఫ్ లైఫ్ ఫౌండేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

## గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.




మెదక్ జనవరి 9 ప్రాజబలం ప్రతినిది :-రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను గురుకులాల్లో చేర్పించేందుకు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చేరి ఉన్నత భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, రీజనల్ కోఆర్డినేటర్ గంగరామ్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ రాయ్, కౌడిపల్లి పాఠశాల ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ పాల్గొన్నారు.

# తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఒక్కోరరికి .25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా..ఇతం నో..1

## తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి ఒక్కోరరికి .25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

అమరావతి జనవరి 9: వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున ఇవ్వనున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడిని వారిని తిరుపతిలోని రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. దీంతో పలువురు మంత్రులు ఆస్పత్రికి వెళ్లి బాధిత కటుంబాలను పరామర్శిస్తున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా బాధితులకు అండగా ఉంటుందని మంత్రులు భరోసా కల్పిస్తున్నారు.కాగా తోపులాటలలో ఆరుగురు భక్తులు దుర్మరణం చెందారు. ఇందులో ఐదుగురు మహిళలు ఉన్నారు. గురువారం ఉద యం 5గంటలకు జారీచేసే వైకుంఠ ద్వారదర్శ నం టోకెన్ల కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో సిబ్బంది ముందుగా భక్తులను రోడ్లపై గుమికూడకుండా పార్కులో ఉంచారు. అనంతరం పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. ఈ సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటుచేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయకపోవడంతో తోపులాట జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టే పురుగు నివారణకు సరికొత్త పరిష్కారం అమిటాప్ (AMITAP)ను ఆవిష్కరించిన అమిష్ క్రాప్ సైన్స్



మార్కెట్లోకి “ అమిటాప్ (Amitap )” విడుదల, రైతులకు సమయం, ఖర్చు ఆదా!

వ్యవసాయ మార్కెట్ కమిటీ, మెదక్ లో అమిటాప్ (Amitap) ప్రోడక్ట్ ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ కీటక నాశిని మందులు ఎంత మోతదులోవాడాలో, ఎలా పిచికారీ చేయాలో కంపెనీలు తప్పనిసరిగా రైతులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

అమిష్ క్రాప్ సైన్స్ వైస్ ప్రెసిడెంట్ ( శిక్షణ రంగం ) అమరేష్ కుమార్ మాట్లాడుతూ కీటక నాశిని మందుల తయారీలో మా రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ టీం చాలా పటిష్టంగా ఉన్నదని, పురుగు మందుల తయారీ నాణ్యతలో రాజీలేకుండా రైతులకు తక్కువ ఖర్చు లో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా మా సంస్థ ముందు పోతుందని, అలాగే అన్ని పంటలకు సంబందించిన పురుగు, తెగుళ్ల నివారణ కొరకు మరిన్ని నాణ్యత కల్గిన ప్రోడక్ట్సుని త్వరలో మార్కెట్ లోకి విడుదల చేస్తామని తెలియచేసారు.

భారతీయ అగ్రి ఇన్పుట్ల పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న అమిష్ క్రాప్ సైన్స్ వరిలో ప్రధానంగా కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టే పురుగు నివారణకు అమిటాప్ (%ూవీ×ూ్రా%) అనే కొత్త ఉత్పత్తిని ప్రారంభించినట్లు ప్రకటించింది. మార్కెట్లో కీటక నాశన తయారీ విభాగంలో పేరుగాంచిన అమిష్ క్రాప్ సైన్స్.

భారతదేశంలో వరి అత్యంత ముఖ్యమైన ఆహార పంటలలో ఒకటి. మరియు జనాభాలో 60% కంటే ఎక్కువ మందికి ఇది ప్రధానమైన ఆహారం. కాబట్టి, తెగుళ్ళనుండి నుండి పంటను రక్షించే వ్యవసాయ-పరిష్కారాన్ని ప్రవేశపెట్టడం తప్పనిసరి అని అమిష్ క్రాప్ సైన్స్ భావించింది.

అమిటాప్ (Amitap) 4+% కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4% %+=% మూలకంగా కలిగిన ఒక ప్రత్యేకమైన కీటక నాశిని . వరిలో తెగులు అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వ్యాపించిన వ్యాధి, అమిటాప్ వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టే పురుగు లకు అద్భుతమైన పరిష్కారాన్ని అందిస్తుంది.

ఇది గుళికల రూపంలో ఉండే కీటక నాశని. వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు పచ్చ పురుగులకు వరి నాటిన 20-25 రోజుల మధ్యలో మొదటి దఫా ఎకరానికి 5 కేజీ ల ఎరువులతో కలిపి వాడితే కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టే పురుగు నివారణ చెంది, కాండం ఎపుగా పెరుగుతుంది. దీనినివాడటం చాలా సులభం. రైతులకు సమయాన్నిఆదా చేస్తుంది.

మార్కెట్లో అనేక రసాయనాలు ఉన్నప్పటికీ అమిటాప్ (Amitap) మిగిలిన వాటికి భిన్నమైనది. దీనిని వాడే పద్దతి పరంగా ప్రత్యేక స్థానాన్ని పొందుతుంది. ఈ రోజుల్లో వ్యవసాయ కూలీల కొరత కూడా ఎక్కువగా ఉంది. రైతులకు ఖర్చులు మరియు సమయాన్ని ఆదా చేయడంలో సహాయపడే విభిన్న పరిష్కారాన్ని తీసుకురావడం ద్వారా %ూవీ×ూ్రా% ఈ సమస్యను పరిష్కరిస్తుంది.

ఈ కార్యక్రమంలో అతిధులు పాల్గొన్న విజయ నిర్మల, సహాయ వ్యవసాయ సంచాలకులు, టి. రాజ నారాయణ్, వ్యవసాయ అధికారి మరియు సి. హెచ్. హనుమంత్ రెడ్డి, %ూరాజూ% చైర్మన్ అలాగే కంపెనీ తరుపున పవన్ కుమార్, రీజినల్ సేల్స్ మేనేజర్, అభిషేక్, సేల్స్ ఆఫీసర్, డిస్ట్రిబ్యూటర్ మరియు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఎస్.జీ.టి.యు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ.




**తూప్రాన్, జనవరి, 9. ప్రాజబలం ప్రతినిధి.** ఎస్జీటీయు మెదక్ జిల్లా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గురువారం ఉదయం తూప్రాన్ మండల వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ హాజరైనారు. తూప్రాన్ మండల విద్యాధికారి పర్వతీ సత్యనారాయణ, మనోహరబాద్ మండల విద్యాధికారి మల్లేశంలు ప్రత్యేక అతిథి లుగా హాజరై టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు జింక అశోక్ ప్రధాన కార్యదర్శి జగన్, ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి సత్యం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, తూప్రాన్ మండలం అధ్యక్షులు గాంధీ, ప్రధాన కార్యదర్శి యాదగిరి , మనోహరబాద్ మండల అధ్యక్షులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మంజీర, జిల్లామహిళా కార్యదర్శిలు విజేత, శ్రీవేణి, యశోద, జ్యోతి, జిల్లా కార్యదర్శులు నర్సింలు, షాహిద్, రాజు, వెల్దుర్తి మండల అధ్యక్షులు యాదగిరి, శివ్వంపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్, రామకృష్ణ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దత్తు, తూప్రాన్ మండల ఉపాధ్యాయులు మీనాజ్, శ్రీవాణి, వనిత, పద్మ, వనిత, వెల్దుర్తి మండల ఉపాధ్యాయులు శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన నరసింహ దేవాలయం తూప్రాన్ లోని ఏకైక ఉత్తర ద్వారా దేవాలయం



**మెదక్ తూప్రాన్ జనవరి 9 ప్రాజబలం న్యూస్ :-** ఈనెల 10వ తేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మెదక్ జిల్ల గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ లోని కిష్టాపూర్ రోడ్ లో 4వార్డు రామాలయం సమీపంలో కురుమ నరసింహస్వామి స్వయంభు దేవాలయం ఉత్తర ద్వారా దేవాలయంగా పేరు పొందిన అతి పురాతనమైన దేవాలయం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నుండి స్వామివారికి అభిషేకం విష్ణు సహస్రనామ పారాయణం కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాలు వైభవ్ పేతుండ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పోలీసు సేవల ఫీడ్బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్

### క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను ప్రారంభించిన జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ జనవరి 9 ప్రాజబలం ప్రతినిది:-** పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ రూపొందించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను జిల్లా ఎస్పి శ్రీ . డి.ఉదయ్ కుమార్ రెడ్డి గారు ప్రారంభించారు.

డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీ లతో గురువారంజరిగిన సమావేశం డీజీపీ డాక్టర్ జితేందర్ క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ పోస్టర్లను లాంఛనంగా ప్రారంభించారు.

బాధితులు సమస్యలు విన్నవించేందుకు పోలీస్స్టేషన్లకు వెళ్లిన అనంతరం పోలీసు సిబ్బంది వ్యవహరించిన తీరు, ఫిర్యాదులు మొదలు పాస్పోర్ట్ వేరిఫికేషన్, ఈ - చలాన్, ఎఫ్ ఐ ఆర్, ఇతర సేవల గురించి పోలీస్ సిబ్బందిపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను సేకరించేందుకు క్యూఆర్కోడ్ అందుబాటులో తీసుకొని రావడం జరిగిందని, ఈ పోస్టర్లు పోలీస్ కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్, డిఎస్పి కార్యాలయల్లో స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు.



అన్ని పోలీస్ స్టేషన్లలో అందుబాటులో వుండే క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ప్రజలు సద్వినియోగం చేసుకొని అబిప్రాయాలు తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ఆధానపు ఎస్పి శ్రీ.ఎస్. మహేందర్ మరియు మెదక్ టౌన్ డిఎస్పి శ్రీ ప్రసన్న కుమార్ మరియు తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి , సిఐ రంగాకృష్ణ ,ఎస్సై శివానందం, సుభాష్ గౌడ్ పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అవకాశాన్ని వాడుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 09 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని బి సి బాలుర, బాలిక వసతి గృహాలనులో విద్యార్థిని విద్యార్థులకు వివిధ శాఖల నుండి విద్యార్థులకు బ్లాంకెట్లను పంపిణీ చేయడం జరిగింది. గురువారం విద్యారంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని బిసి బాలుర, బాలికల వసతి గృహాలను ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ దుర్గాప్రసాద్,జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజు వీరు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను,అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలన్నారు. విద్యార్థులు చదువు ద్వారానే దేశానికి సేవ చేసే వారిగా తయార వుతారని తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల అధికారులు అందించిన బ్లాంకెట్ల ను కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ పి జనార్ధన్,వసతి గృహ సంక్షేమ అధికారులు బి శ్రీనివాస్, రమేష్,వెంకటేష్,బ్రహ్మజ హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20 నాటికి భరోసా లబ్దిదారుల జాబితా

నల్గొండ, జనవరి 9, తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఈ నెల 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అయితే ఇప్పటికే దీనికి సంబంధించిన విధివిధానాలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పూర్తిగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా నిధులు వర్తిస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు కాకుండా, రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఉపయోగించిన భూమిని మినహాయించి మిగిలిన అన్ని భూములకు ఈ రైతు భరోసాను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి రైతు ఖాతాలో పన్నెండు వేల రూపాయలు దీంతో పాటు వ్యవసాయ కూలీలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి ప్రకటన చేసిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలను సేకరిస్తున్నారు. అలాగే లబ్దిదారుల వివరాలను కూడా నోట్ చేసుకుంటున్నారు. కానీ పంట భూముల్లో వేయకపోయినా ఆ భూమి వ్యవసాయ యోగ్యమైనదిగా ఉంటే చాలు దానికి రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. పంట ఎప్పుడు వేశారన్నది కాకుండా.. ఎప్పుడైనా పంట వేసుకునే అవకాశం ఉన్న భూములన్నింటికీ రైతు భరోసా నిధులను ఆ యా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. జనవరి 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో విడతల వారీగా ఈ నిధులను జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అరవై లక్షల మంది వరకూ... ఈ పథకం కింద దాదాపు అరవై లక్షల మంది రైతుల వరకూ లబ్ది పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీ నాటికి లబ్దిదారుల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించింది. తొలి విడతగా ఎకరానికి ఆరు వేల రూపాయలు చెల్లించనున్నారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలలకు కూడా రెండు విడతలుగా నగదు చెల్లించాలని నిర్ణయించారు. ఇందుకోసంఇప్పటికే నిధులను కూడా సిద్ధం చేశారు. ఒక్క వ్యవసాయ కూలీలకు ఇచ్చే ఆత్మీయ భరోసాకు 700 కోట్ల రూపాయలు అవసరమవుతాయని అంచనా వేసి ఈ మేరకు నిధులను సిద్ధం చేసి పెట్టింది. రైతు భరోసాకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలను అధికారికంగా ప్రభుత్వం విడుదల చేయనుంది.

## సినిమా టికెట్ ధరలను తగ్గించాలి

ప్రపంచవ్యాప్తంగా జనవరి 10వ తేదీన బాలీవుడ్ స్థాయిలో రిలీజ్ అయ్యే గేమ్ చేంజర్ సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేస్తున్నామని,పెంచిన సినిమా టిక్కెట్ల ధరలను తగ్గించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కోట రమేష్,ఆనగంటి వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సినిమా టిక్కెట్ల ధరలను పెంచేది లేదని కఠినంగా ఉంటామని ప్రకటించారు.కానీ సిని ఇండస్ట్రీ వారితో భేటి తర్వాత ముఖ్యమంత్రి మాట తప్పి గేమ్ చేంజర్ సినిమా కు అనుమతి ఇవ్వడం వెనక ఉన్న మతలబు ఏంటని,ఎవ్వరి ప్రయోజనాల కోసం మాట మార్చారని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం పూటకొ నిర్ణయం తీసుకోవడం సరియైంది కాదన్నారు.సిఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటకు కట్టుబడి ఉండి సినిమా టిక్కెట్ల ధరలను పెంచకుండా ,బెనిఫిట్ షో లకు పర్మిషన్స్ ఇవ్వకుండా ఉండాలని,ప్రతి సినిమా సందర్భంగా సినిమా టిక్కెట్ల ధరలను పెంచడంతో ప్రేక్షకులపై భారం పడుతుందని దీంతో వినోదాన్ని వారికి దూరం చేయడమే అవుతుందని తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com